ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 24, డిసెంబర్ 2024 16 పేజీలు




16వ పేజీలో...

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాలమాయా దేవి

ఓటర్ జాబితా సవరణ పారదర్శకంగా చేపట్టాలి

ఓటర్ సవరణపై అధికారులతో సమీక్షించిన ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్



# అంబరాన్నంటిన.. సింగరేణి సంబురాలు



- సింగరేణి తల్లికి 136 ఏళ్లు...
- వ్యాపార రంగంలో దూసుకుపోతున్న సంస్థ
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉత్పత్తి లక్ష్య సాధనలో అందరూ సమిష్టి కృషి చేయాలి
- 2030 నాటికి వంద మిలియన్ టన్నుల ఉత్పత్తే లక్ష్యం
- సింగరేణి డే వేడుకల్లో సంస్థ సీఎండీ బలరాం
- పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీలు

**కొత్తగూడెం, డిసెంబర్ 23 – ప్రభాతవార్త:**
సిరులవేణి సింగరేణి తల్లి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. అంబరాన్నంటేలా సంబురాలు నిర్వహించారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటోంది. రాష్ట్ర ఏర్పాటుతో పాటు రాష్ట్ర అభివృద్ధికి సంస్థ తనవంతు కృషి చేస్తోంది. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాలతో పాటు కొత్తగూడెం కార్పొరేట్‌లోని ప్రకాశం స్టేడియంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. సింగరేణి సంస్థ



ఆవిర్భవించి 138వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా సంస్థ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతతో సరిపెట్టుకోకుండా వ్యాపార రంగంలో కూడా దూసుకుపోతూ ఆర్థికంగా నిలదొక్కుకుంటోంది. పక్కా



2 లో..

ప్రణాళికతో ముందుకు పోతున్నామని, ప్రస్తుత ప్రైవేట్ సంస్థలతో నిలదొక్కుకోవాలంటే సింగరేణిలో వినియోగిస్తున్న యంత్రాలను 20 గంటలు ఉపయోగించుకోవడంతో పాటు కార్మికులకు కూడా 5 గంటలు



2వ పేజీలో...

## మావోయిస్టు అగ్రనేత ప్రభాకర్‌రావు అరెస్టు

-ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం కాంకేర్ జిల్లా పోలీసుల అదుపులో

-ఇతని తలపై రూ.25లక్షల రివార్డు

-పలు రాష్ట్రాల్లో డజన్ల కొద్ది కేసులు

-40 యేండ్లుగా ఉద్యమంలోనే

**చర్ల, ప్రభాతవార్త :**
మావోయిస్టు అగ్రనేత, దండకారణ్య సబ్ జోనల్ కమిటీ సభ్యుడు ప్రభాకర్ అలియాస్ బాలమూరి నారాయణరావును ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం కాంకేర్ జిల్లా పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. కాంకేర్ జిల్లా అంతఘర్ పోలీసు స్టేషన్ పరిధిలో ప్రభాకర్‌రావు తన అనుచరులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు డీఆర్జీ, ఎస్పీఎఫ్, సీఆర్పీఎఫ్ బలగాలు పథకం

## మెడికల్ డిస్ట్రిబ్యూటర్ల మాయాజాలం

- డాక్టర్లకు పర్సంటేజీలు ఆఫర్ చేస్తున్న కంపెనీలు
- రోగులపై మందులను ప్రయోగిస్తున్న వైద్యులు
- మెడికల్ షాపులపై డిస్ట్రిబ్యూటర్ల పెత్తనం
- అడ్డదారిలో సొమ్ము చేసుకుంటున్న డిస్ట్రిబ్యూటర్లు

**ఖమ్మం ప్రభాతవార్త:**
ఖమ్మం కేంద్రంగా కొందరు మెడికల్ డిస్ట్రిబ్యూటర్లు పెత్తందారి విధానాన్ని అనుసరిస్తున్నారు. చిన్న చితక మెడికల్‌షాపులపై కర్ర పెత్తనం చేస్తున్నారు. తాము తీసుకొచ్చిన మందులను అమ్మకాలు చేయాలని ఏ కంపెనీ అయితే పర్సంటేజిల రూపంలో ఎక్కువ సొమ్ము చెల్లిస్తుందో ఆయా కంపెనీలకు చెందిన ఔషదాలను పెద్ద ఎత్తున దిగుమతి చేసు కొని డాక్టర్ల చేత ఆయా మందులను రోగులకు అంటగడు తున్నారు. ఔషద తయారి కంపెనీలు రిప్రంజెటర్ల ద్వారా నేరుగా కొందరు డాక్టర్లు వారు వైద్యం చేసే ఆస్పత్రిలోనే స్వతహాగా మెడికల్‌షాపులను ఏర్పాటు చేసుకొని వాటి నుండి రోగులకు మందులు అందిస్తున్నారు. దీంతో ఇటు కంపెనీలు అటు డాక్టర్లకు రెండు వైపులా పెద్ద ఎత్తున ఆదాయం



2 లో..



2వ పేజీలో...

## మధిర హస్తంలో.. ఎవరి దారి వారిదే..

పార్టీ కార్యక్రమాలపై దృష్టి సారించని నాయకులు

పెద్దాయన మార్క్ ఆదేశాలతో పరిస్థితి గాడిలోకి రానున్నదా?

నేడు రేపు మధిర లో పర్యటించనున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**మధిర, ప్రభాతవార్త**
మధిర నియోజకవర్గం హస్తం పార్టీలో నాయకుల తీరు ప్రజా ప్రతినిధులుగా చలామణి అయ్యేందుకు కొందరు సమయానుకూలంగా వ్యవహరిస్తున్న తీరు పార్టీ ప్రతిష్ట కోసం విస్తరణ అభివృద్ధి కోసం పని చేస్తున్న వారికి మధ్య ఏడాదికాలంగా కొనసాగుతున్న అంతర్మదనపు

# అంబరాన్నంటిన 'సింగరేణి' సంబురాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

పూర్తిస్థాయిలో విధులు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సంస్థ సీఎండీ బలరాం అన్నారు. సింగరేణి డే సందర్భంగా హెడ్డాఫీస్ నుంచి ప్రకాశం స్టేడియం వరకు 2కే రన్ నిర్వహించారు. అనంతరం సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించి స్టాళ్లను ప్రారంభించారు. రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. డైరెక్టర్లతో పాటు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజులతో కలిసి కార్యక్రమాలను తిలకించారు. అనంతరం సీఎండీ బలరాం మాట్లాడుతూ... నష్టాల్లో కూరుకుపోయిన సింగరేణి సంస్థను కార్మికులు, అధికారులు సమిష్టి కృషితో గత 22 సంవత్సరాలుగా లాభాల బాటలో నగిపిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రైవేట్ కంపెనీల పోటీని తట్టుకొని మార్కెట్ లో మనుగడ సాధించాలంటే ప్రతీ కార్మికుడు తమ విధుల్లో ఎనిమిది గంటల సమయాన్ని పూర్తి స్థాయిలో వినియోగించాలని, యంత్రాల సామర్థ్యాన్ని కూడా 20 గంటలు వినియోగిస్తే ఉత్పత్తి ఖర్చు తగ్గి లాభాలు వీరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ అంశంపై ఆలోచించి తల్లి సింగరేణిని కాపాడుకోవడం కోసం ముందుకు సాగాలన్నారు. మారుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు వ్యాపార రంగంలో కూడా ప్రవేశించిందని అన్నారు మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పడంతో పాటు మరో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని త్వరలోనే ఏర్పాటు చేయనుబోతున్నామన్నారు. వర్మల్ విద్యుత్తో పాటు సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి కరెంట్ బిల్లులను సగానికి పైగా పొదుపు చేసుకుంటున్నాదున్నారు. దర్మల్ విద్యుత్ కాకుంగా కేవలం సోలార్ విద్యుత్ వాడుతూ నెట్ జీరో కంపెనీగా సింగరేణి దేశంలోనే కీర్తిప్రతిష్టల్లో ముందుందన్నారు. కార్మికుల సంక్షేమణ కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా కార్మికులకు కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడంతో పాటు కాంట్రాక్టు కార్మికులకు రూ. 30 లక్షల ఉచిత బీమా సామ్యాన్ని కూడా అమలు చేస్తున్న సంస్థ మాత్రమే అన్నారు. డైరెక్టర్లు వెంకటేశ్వర్‌రెడ్డి, సత్యనారాయణరావు, జీఎంలు కవితా నాయుడు, శ్రీనివాసరావు, సూర్యనారాయణ, ఇతర జీఎంలు, అధికారులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మెడికల్ డిస్ట్రిబ్యూటర్ల మాయజాలం

సమకూరుతుంది. జిల్లాలో కేవలం ఒక్కనెలలోనే 10కోట్ల రూపాయల ఔషధ అమ్మకాల కార్యకలాపాలు సాగుతున్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**– ఒరిజినల్ కంపెనీల మాటున నకిలీ కంపెనీల మందులు అమ్మకాలు –**

ప్రస్తుతం సమాజంలో ఒరిజినల్ కంపెనీలుగా చెలామణి అవుతున్న ట్యాబెట్లు వాటి విక్రయాలపై నామమాత్ర పర్సంటేజ్ లబిస్తుంది. ఇవి కాకుండా వీటి మాటునే ఒకే తరహాలో పేరు కల్గిన జనరిక్ లేదా ఇతర నకిలీ మందులను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకొని ఒకటికి బదులు నాలుగు రకాల ఔషదాలను పేషంట్లకు అంటగడుతున్నారు. వీటి పనితీరు ఎలా ఉందో తెలుసుకొనేందుకు పేషంట్లను వారంరోజుల్లో ఆస్పత్రికి తిరిగి రావాలని పేషంట్లకు సూచిస్తున్నారు. వాటి పనితీరు ఆషాజనకంగా ఉందని భావిస్తే ఎక్కువ పర్సంటేజి రూపంలో డబ్బు పోగేసుకోవచ్చని అనే ఆలోచనతో నెల నుంచి 3 నెలలకు సరిపోను మందులను పేషంట్లకు అంటగట్టి కొత్త సరుకు దిగుమతి చేసుకునేందుకు ఆర్డర్లు పెడుతున్నారు. దీని ద్వారా కొందరు డాక్టర్లు మందులపై వచ్చే ఆదాయం 3రెట్లు అధికంగా ఉండటంతో ఇటు డిస్టిబ్యూటర్లను అటు రిప్రంజేటివ్‌లను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు.

**– డిస్ట్రిబ్యూటర్ల వసూళ్లపర్వం –**

ఔషదాల తయారి సంస్థల నుంచి పెద్ద ఎత్తున ఒరిజినల్ మందులకు సరిపోను డ్రగ్ కల్గిన నకిలి మందులను దిగుమతి చేసుకొని వాటి మాటున ఇటు ఆస్పత్రులకు అటు మెడికల్‌షాపులకు ఔషదాలను సరఫరా చేస్తున్నారు. డిస్ట్రిబ్యూటర్లు ఎమ్మార్పిరేట్ల కంటే 20శాతం మేర ధర తగ్గించినట్లు లెక్కలు చూపుతూ సగానికి సగం మేర ధరలతో మందులను దిగుమతి చేసుకొని పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారు. తాము చెప్పిన మందులనే విక్రయించాలని వేరే కంపెనీ వాడరాదని ఇతర డీలర్ల నుంచి వేరొక కంపెనీల నుంచి మందులు దిగుమతి చేసుకోరాదని మెడికల్‌షాపులకు అల్టిమేటం విధిస్తూ బెదిరింపులకు దిగుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అప్పుల రూపంలో ముందస్తుగా ఔషదాలను అంటగట్టి లక్షలకు లక్షలు వసూళ్లకు పాల్పడుతున్నారు.

**– డాక్టర్లకు భలే ఆఫర్లు –**

తమ కంపెనీ మందులను పేషంట్లకు అంటగడితే ఆయా మందుల అమ్మకాలపై వచ్చే లాభంలో నీకింతా నాకింత అనే ధోరణి కొనసాగుతుంది. కొన్ని కంపెనీలు డాక్టర్లను మచ్చిక చేసుకునేందుకు గోవా, ఇతర టూరిజం స్పాట్లకు తీసుకువెళ్తున్నారు. మరికొందరు డాక్టర్లను విమానాల ద్వారా ఏకంగా విదేశాలకు తరలిస్తూ మచ్చిక చేసుకుంటున్నారు. మరికొందరు డాక్టర్లకు కార్లు, ద్విచక్రవాహనాలు, గిఫ్ట్‌లు అందిస్తున్నారు. ఇవి వద్దన్న వారికి పెద్ద ఎత్తున నగదును ముట్టచెప్పుతున్నారు. ఖమ్మం కేంద్రంగా సాగుతున్న ఈ మెడికల్ మాఫియాతో నెలకు కోట్లాది రూపాయల సొమ్ము చేతులు మారుతున్నాయి. కొందరు మెడికల్ డిస్ట్రిబ్యూటర్లు ఖమ్మంలో రాజకీయ నేతలను తలదన్నేరీతిలో మెడికల్ మాఫియాను కొనసాగిస్తున్నారు. కొందరు డిస్ట్రిబ్యూటర్లు రింగ్‌గా ఏర్పడి ఒక ముఠా మాదిరిగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఇటువంటి వారిపై దాడులు చేసేందుకు అనుమతి లేని మందుల అమ్మకాల నిషేదానికి లేదా కట్టడి చేయడానికి సంబంధిత డ్రగ్స్ అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగానే ఉన్నాయి. వారు అమ్మిందే మందు వేసిందే గోలి అన్న తరహాలో మూడు పువ్వులు ఆరు కాయలుగా ఈ అవినీతి సామాజ్ర్యం జిల్లాలో కొనసాగుతున్నాయి. చిన్నపాటి డీలర్లను మెడికల్ షాపులపై ఉక్కుపాదం మోపుతూ అమ్మకాలు చేయకుండా కర్రపెత్తనం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నిషేదించిన ఔషదాలను గుట్టుచప్పుడుగా అమ్మకాలు చేపడుతున్నారు.

**– లైసెన్సులు ఒకరివి షాపులు మరోకరివి –**

ఔషదాలకు అమ్మకాలకు అవసరమైన లైసెన్సులను ఆయా డిస్ట్రిబ్యూటర్లు మెడికల్ షాపులు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ గతంలో తీసుకున్న సర్టిఫికెట్లను వారి పేరు మీదనే రెన్యు వల్ చేయిస్తూ కాలాన్ని వెల్లదీస్తూ సర్టిఫికేట్లు లేని విద్యపరిజ్ఞానం లేని కొందరు వ్యక్తులు మెడికల్ మాఫియాలో చిక్కుకుని నాలుగు రాళ్ల కోసం సొమ్మును పోగేసుకునే పనిలో ఉన్నారు. ఇటువంటి వ్యక్తులు ఏకంగా సంబంధిత అధికారులనే బెదిరించే దోరణికి దిగుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**– ఆచూకి లేని డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు –**

మాముళ్ల మత్తులో తేలుతున్న కొందరు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు నిషేదిత ఔషదాలను అడ్డుకోవాల్సిన యంత్రాంగం కనుచూపుల్లో కూడా కనిపించడం లేదు. ఆఫీసుకు రావడం లేదు. స్టాంపుల పేరుతో ఇంటి వద్ద లేదా ఇతర ప్రాంతాల్లో జల్సాలు చేస్తూ ప్రభుత్వ సొమ్మును జీతాల రూపంలో జేబులో వేసుకుంటున్నారు. ఇవి చాలవు అన్నట్లుగా నెలనెలా మెడికల్‌షాపులు చుట్టూ డిస్ట్రిబ్యూటర్ల చుట్టూ తిరుగుతూ చందాల మాదిరిగా డబ్బులు వసూళ్లు చేస్తున్నారని సంబంధిత బాధితులే వెల్లడిస్తున్నారంటే వీరి ఆదాయం ఏ స్థాయిలో ఉందో మాటల్లో చెప్పలేనిది. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన ఔషద నియంత్రణ అధికారులు మెడికల్ మాఫియాతో కుమ్మకై చీకటి ఒప్పందాలు చేసుకుంటూ విచ్చలవిడిగా నకిలి మందుల అమ్మకాలకు పచ్చజెండా ఊపుతున్నారు. అర్హత లేని వ్యక్తులు విద్యా పరిజ్ఞానం లేని సిబ్బందిని పేపర్‌బాయ్ లాంటి వ్యక్తులను మెడికల్‌షాపులో విధులు నిర్వహిస్తూ తక్కువ వేతనాలతో గంటల వారిగా పనిచేస్తూ ఔషదాలను రోగులకు అంటగడుతున్నారు. కొందరు డాక్టర్లు వ్రాసే చేతిరాత చదవడానికి అర్థం కాదు. ఒకటి రెండు లెటర్లు అర్థమైన కూడా మిగతావి కోడు భాష మాదిరిగా కోడి గెలికినట్లు వారి చేతివ్రాత ఉంటుంది. కొందరు డాక్టర్లు వ్రాసే వ్రాత చదవడానికి అర్థంకాదు. వారు ఉండే ఆస్పత్రిల్లోనే మెడికల్‌షాపు సిబ్బందికి మాత్రమే అర్థమవుతుంది. ఒక వేళ అర్థం కాకుంటే పక్కనే ఉన్న డాక్టర్‌ను సంప్రదించి ఆ ట్యాబ్లెట్ వివరాలను తెలుసుకొని పెషంట్‌కు అందిస్తారు. కానీ వీధుల వెంట ఉండే మెడికల్‌షాపుల్లో అమ్మకాలు సాగించే మెడికల్‌షాపు నిర్వహకులు వారి ఎంపిక చేసుకునే సిబ్బంది చేత ఔషదాలు అమ్మకానికి వెళితే డాక్టర్ వ్రాసిన మందుల చిట్టి అర్థంకాక మొదటి రెండు అక్షరాలను ఆసరాగా చేసుకొని వారికి తోచిన ఔషదాలను రోగులకు అంటగట్టే ప్రమాదం రాకపోలేదు. ఇటువంటి ఘటనలు వెలుగులోకి రాక ముందే ఔషద నియంత్రణ అధికారులు ప్రతి మెడికల్‌షాపులపై దాడులు నిర్వహించి అర్హత లేని సిబ్బందిని గుర్తించి ఆయా మెడికల్‌షాపులో నిషేదిత ఔషదాలు ఏమైనా ఉన్నట్లు గుర్తిస్తే సంబంధిత మెడికల్‌షాపులను సీజ్ చేసి వారి లైసెన్సును రద్దు చేసిన ప్పుడే ఈ వ్యవస్థలో కొంతలో కొంతైనా మార్పు వస్తుంది. జిల్లాలో పెట్రేగిపోతున్న కొందరు మెడికల్ డిస్టిబ్యూటర్ల పనితీరుపై తక్షణమే రంగంలోకి దిగి వారి గౌడౌన్లలో ఉన్న స్టాకును పరిశీలిస్తే గుట్టురట్టుకాక మానదు. ప్రభుత్వానికి చెందాల్సిన జిఎస్టీ పన్నుల ఎగువేతపై లెక్కలు సరిచూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మధిర "హస్తంలో" ఎవరి దారి వారిదే

ఆధిపత్య విధానాలు దశాబ్దకాలంగా పొడచూపని పరిస్థితులకు భిన్నంగా మారి చర్చనీయాంశంగా మారుతున్నాయి. రెండు దశాబ్దాలుగా మధిర నియోజకవర్గంలో హస్తం పార్టీలో గ్రూపులు లేని పరిస్థితి ఉంది. స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి నియోజకవర్గంలో అభివృద్ధి మంత్రాన్ని మాత్రమే ఆయుధంగా పెట్టుకున్న పెద్దాయన అదే నమ్మకాన్ని ప్రజలు గుర్తుంచుకునేలా నాయకుడు ప్రజా ప్రతినిధి అంటే మా ..భట్టి విక్రమార్క..నే అనే నమ్మకాన్ని ఉంచుతూ పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో కూడా విజయనందించడమే కాకుండా, 2023లో నాలుగోసారి మరో మారు అఖండ విజయాన్ని అందించి రాష్ట్రానికి అత్యున్నత పదవి అలంకరించే దిశగా ఆయనకు డిప్యూటీ సీఎం హోదాను అందించింది మధిర ప్రజానీకం. రాజకీయ ఎత్తుగడలకు రాజనీతిజ్ఞతకు సంబంధించి తన నీడ కూడా విమర్శలను దరి చేరనిచ్చేందుకు అవకాశం ఇవ్వని భట్టి విక్రమార్కకు సుదీర్ఘకాలంగా పార్టీ సంస్థాగత నిర్మాణంలో నెలకొన్న సమాంతర వ్యవస్థ ఎప్పుడు మారకపోవడంతో నాయకుల మధ్య స్నేహపూర్వక అంతర్మదన విభేదాలు కొంతకాలంగా ప్రత్యక్షంగా పరోక్షంగా పలు సందర్భాల్లో చర్చనీయాంశంగా మారడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం మెండుగా ఉంటుందన్న శతాబ్ద కాల పార్టీ విధానాలకు తీసిపోని విధంగా ఈ వ్యవహారాలు కొనసాగుతుండడం గమనార్హం. పార్టీ బాధ్యతలు నిర్వహిస్తున్న వారు సామాజిక ఆర్థిక అసమానతలతో ఉండగా, ఈ రెండు అంశాలను ప్రభావితం చేసేవారు ఎన్నికల అప్పుడు తమ బలాన్ని చూపుతూ పార్టీ గొడుగు కింద ఆర్థిక లాభ దాయక అంశాలతో కూడిన వ్యవహారాలలో ప్రయోజనాలను పొందే దిశగా అడుగులేస్తుండడం సర్వసాధారణం. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పార్టీ నే అంటిపెట్టుకొని బాధ్యతలను నిర్వహించి, పార్టీ నిర్ణయాలకు కట్టుబడి వ్యవహరించిన వారికి దక్కాల్సిన సముచిత స్థానం దక్కటం లేదన్న విమర్శ నెలకొంది. దీనికి కారణం దశాబ్ద కాలం నాటి అధికార పార్టీ హోదాను అంటి పెట్టుకొని ప్రయోజనాలు పొందినవారు తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పార్టీలో చేరి అంతా తామే అన్నట్లు వ్యవహరిస్తున్న తీరు సుస్పష్టం. ఈ వ్యవహారాలకు కొంతమంది పదేళ్ల కాలం కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉన్నమాజీ నాయకులు మద్దతుగా నిలవడంతో ఈ సమస్య మరింత జటిలంగా మారింది అని చెప్పవచ్చు. నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం పర్యటించినప్పుడు, అమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ మల్లు నందిని నియోజకవర్గ కేంద్రంలో ఉన్న సందర్భాల్లో వారి పర్యటనల సందర్భంగా హడావుడి చేస్తూ ఆర్భాటపు ప్రచారాలకు ముందుంటున్న నాయకులు ఆ తర్వాత ఎప్పుడు పార్టీ కార్యక్రమంలో కానీ పార్టీ కార్యాలయ ప్రాంతానికి గాని అందుబాటులో ఉండకపోవడం ఈ వైరుధ్యపు పరిస్థితులకు అద్దం పడుతుందని చెప్పవచ్చు. పార్టీ కార్యక్రమాలు గ్రూపులుగా విడిపోయి నిర్వహిస్తూ ఆధిపత్యపు విధానాలకు మార్గం వేస్తున్న పరిస్థితులు ఇటీవల కాలంలో ఎక్కువగానే జరుగుతున్నాయి. దీనికి తోడు ఇటీవల కాలంలో పార్టీలో చేరికలకు సంబంధించి కొనసాగుతున్న విధానాలు పరిస్థితు లు కొంతమంది నాయకులు వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం చేపట్టే విధంగా పెయిడ్ కార్యకర్తలను తయారు చేయించి పార్టీలో చేర్పులు అంటూ ప్రచారాలకు ఆజ్యం పోస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. మార్పు పార్టీ ఉన్నతికి విస్తరణకు దోహదపడే విధంగా ఉండాలి తప్ప "నడిబజార్లో నాయకుడ్ని తూలనాడుతూ నగ్నంగా విమర్శలు చేసిన వారిని, నాయకుడు గెలుపు కోసం పనిచేస్తున్న వారిని ముహూర్తం పెట్టి మరీ మీ అంతు చూస్తామని బెదిరించిన" వారిని పార్టీలో చేర్చుకొని అందలమెక్కిస్తుండడం, సదరు బెదిరింపులకు పాల్పడిన వారిని ఎదుర్కొని పనిచేసిన వారిని వారి ప్రాంతాల్లో తలెత్తుకోకుండా చేస్తున్న పరిస్థితులు పార్టీ శ్రేణుల్లో అంతర్మదనానికి గురిచేస్తున్నాయని బహిరంగ ప్రచారం జరుగుతుంది. ప్రస్తుతం కొనసాగుతున్న పరిస్థితులపై ఎప్పటికప్పుడు తన ఇంటిలిజెన్స్ ద్వారా సమాచారం తెలుసుకుంటున్న పెద్దాయన నాయకుల వ్యవహార శైలిలో మార్పు వస్తుందన్న ఆలోచన చేస్తుండడం కొనసాగుతూ వస్తుంది. అయితే త్వరలోనే గ్రామ పంచాయతీలు స్థానిక సంస్థల ఎన్నికలు మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్న క్రమంలో నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులపై డిప్యూటీ సీఎం దృష్టిసారించినట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగానే ఈనెల 24 25 తేదీలలో మధిర నియోజకవర్గంలో ఆయన పర్యటించనున్నారు. ఈ క్రమంలో మధిర ఎర్రుపాలెం బోనకల్, మధిర పట్టణం పరిధిలోని పార్టీ నాయకులు డివిజన్ ఇన్చార్జిలతో ఆయన సమీక్ష నిర్వహించనునట్లు సమాచారం. ఈ మేరకు ఆయన నాయకుల మధ్య సయోధ్యను నెలకొల్పడంతోపాటు భవిష్యత్తు పార్టీ నిర్మాణాత్మకత, స్థానిక ఎన్నికల్లో గెలుపు బాధ్యతల అప్పగింతలపై దిశా నిర్దేశనం చేస్తారన్న ఆశల అభిప్రాయాల్లో నాయకులు ఉన్నారు. రెండు దశాబ్దాలుగా తన మార్కు ఆదేశాలతో పార్టీలో, శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్న భట్టి విక్రమార్క, ప్రస్తుతం తీ సుకునే నిర్ణయంతో నియోజకవర్గంలో మార్పుకు అడుగులు పడతాయని కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులు ఆశ పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో గడపగడపకు ప్రగతి తో ఏ ప్రాంతానికి చెందిన నాయకులను ఆ ప్రాంతంలో పనిచేసేందుకు, ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా బాధ్యతలను నిర్దేశించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ పరిస్థితుల్లో మార్పు రావాలని కోరుకుంటున్న నాయకుల ఆశలకు అధినాయకుడు ఇచ్చే భరోసా ఎలా ఉండనున్నదనేది వేచి చూడాల్సిందే

# మావోయిస్టు అగ్రనేత ప్రభాకర్‌రావు అరెస్టు

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రకారం ఆయన ఉన్న రహస్య ప్రాంతాన్ని చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు. ఈయన గత 40 సంవత్సరాలుగా మావోయిస్టు ఉద్యమంలో వివిధ హోదాల్లో పనిచేశాడు. ఆంధ్ర, తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్‌తో పాటు అనేక రాష్ట్రాల్లో ఇతనిపై పలు కేసులు ఉన్నాయి. 1984లో నక్సల్స్ ఉద్యమంలో చేరి గత 40 యేండ్లుగా చురుగ్గా పనిచేస్తున్నాడు. ఇతని స్వగ్రామం తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా, బీర్పూరు గ్రామం కాగా ఈయన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు గణపతికి బంధువు. మావోయిస్టు సభ్యులు బసవరాజు, రామచంద్రారెడ్డి, దేవ్‌జీ, మల్లారెడ్డి తదితరులతో మంచి సన్నిహితం ఉంది. ఇతని భార్య మావోయిస్టు ఉద్యమంలోనే ఉండి ప్రస్తుతం డివిజన్ కమిటీ మెంబర్‌గా రావుఘడ్ ఏరియా కమిటీ ఇంచార్జ్‌గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం మోపాస్ మొబైల్ పొలిటికల్ స్కూల్ ఇంచార్జ్‌గా ఛత్తీస్‌ఘడ్‌లోని దండకారణ్యంలో పనిచేస్తున్నాడు. మావోయిస్టు అగ్రనేత ప్రభాకర్‌రావు అరెస్టును బస్తర్ రేంజ్ డీఐజీ సుందర్‌రాజ్ అరెస్టును ధృవీకరించారు. ప్రభాకర్‌రావు అరెస్టుపై మీడియా సమావేశంలో ఆయన పలు విషయాలు వెల్లడించారు. బస్తర్ డివిజన్ పరిధిలో మావోయిస్టులపై భద్రతా బలగాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని, ఈ ఏడాది ఇప్పటి వరకు 884 మంది మావోయిస్టులను అరెస్టు చేశామని అన్నారు. మావోయిస్టు అగ్రనేత ప్రభాకర్‌రావు అరెస్టు పోలీసుల విజయవంతంగా పేర్కొన్నారు. ఇతనిపై పలు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో కేసులు ఉన్నాయని, ఇతని తలపై రూ.25లక్షల రివార్డు ఉందని అన్నారు. ప్రస్తుతం పోలీసుల అదుపులో ఈయనను విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు.

**–మావోయిస్టు అగ్రనేత ఆర్కేస్థూపం ధ్వంసం**

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు అక్కిరాజు హరగోపాల్ అలియాస్ ఆర్కే స్థూపాన్ని భద్రతా బలగాలు ధ్వంసం చేసాయి. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా కోమటిపల్లి గ్రామంలో మావోయిస్టు అగ్రనేత ఆర్కే స్మారకస్థూపాన్ని మావోయిస్టులు నిర్మించారు. ఈ స్థూపాన్ని సోమవారం భద్రతా బలగాలు మందుపాతర అమర్చి 62 అడుగుల స్థూపాన్ని ధ్వంసం చేశారు.

**–ఇన్‌ఫార్మర్‌నెపంతో యువకుడు హత్య**

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు మరోసారి హింసాత్మక ఘటనకు పాల్పడ్డారు. పోలీసు ఇన్‌ఫార్మర్ నెపంతో ఆదివాసీ యువకుడిని హత్య చేశారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మందులూరి పోలీసు స్టేషన్ పరిధిలోని కంపనార్ గ్రామానికి చెందిన ముకేష్ హేమ్లాను శనివారం మధ్యాహ్నం అపహరించారు. అనంతరం సోమవారం ఆ యువకుడిని హతమార్చినట్లు మావోయిస్టు పార్టీ గంగలూరి ఏరియా కమిటీ ప్రకటించింది.

## ఏసు చూపిన శాంతిమార్గంలో పయనిద్దాం: ఎమ్మెల్యే



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
ఏసు చూపిన శాంతిమార్గంలో అందరూ నడవాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం 24 ఏరియాలోని కమ్యూనిటీ హాల్‌లో ప్రభుత్వం ప్రతి యేడాది నిర్వహిస్తూ వస్తున్న క్రిస్మస్ వేడుకలలో బాగంగా కేక్‌ను కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల మతాలకు సమప్రాధాన్యతను ఇస్తూ వస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రజలందరూ క్రిస్మస్ వేడుకలను సంబురంగా జరుపుకోవాలని తెలిపారు. ఏసుప్రభు బోధించిన బోధనలను అందరూ పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, డీఎస్పీ చంద్రబాను, సిఐ బత్తుల సత్యనారాయణ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు ఐక్యంగా ముందడుగు వేద్దాం




ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
బీసీలందరూ ఐక్యంగా మందడుగు వేయాలని బీసీల హక్కులకై పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని జై భారత్ బీసి పోరాటవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమిశెట్టి వీరన్న పిలుపునిచ్చారు. సోమవారం ఈ మేరకు విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం కొత్తగూడెం బస్టాండ్ పోస్టాఫీస్ మార్గంలో బీసీ ఐక్యవేధిక జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీ సభను సైతం ఏర్పాటు చేసుకుని బీసీల బలాన్ని చూపించాలని తెలిపారు. సామాజిక బాధ్యతతో బీసీలందరం కలసికట్టుగా ఐక్యంగా ముందుకు వెళ్దామన్నారు. ఈ సమావేశంలో కీన్‌లైటర్ సింగ్ నాగేశ్వర్‌రావు, నాగ, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను పరిశీలించిన ఆర్డీఓ



పెనుబల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త
ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ళ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ఎంపిక కోసం మండలంలో అధికారులు ప్రత్యేక యాప్ ద్వారా సర్వే చేసి ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తున్నారు. అందులో భాగంగా సోమవారం మండల పరిధిలోని ఉప్పలచెలక గ్రామంలో సర్వే జరిగింది. ఈ సర్వే జరిగే తీరును ఆర్డీఓ రాజేందర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన దరఖాస్తులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అన్నపూర్ణ, ఆర్ఐ భాస్కర్, ఎంపిఓ ఉపేంద్ర, పంచాయితీ కార్యదిర్శ తదితరులు పాల్గొన్నారు.

## బీటలు వారుతున్న సీసీ రోడ్డు

**- రూ. 27 లక్షలతో పోసినా 27 రోజులు నిలవలేదు**

**- శాంతినగర్ వాసులు**



కల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త
కల్లూరులో పుణ్యపూర్ కెనాల్‌పై శాంతి నగర్ ఎస్సీ కాలనీలో సుమారు 27 లక్షల రూపాయల వ్యయంతో 340 మీటర్లు సీసీ రోడ్డు నిర్మించారు. సిమెంట్‌కు బదులు బూడిద రూపంలో ఉన్న వేస్ట్‌ను వాడటంతో పోసిన 30 రోజుల వ్యవధి కాలంలోనే సుమారు 10 నుంచి 15 చోట్ల పగిలిపోవడం జరిగింది. దళితకాలనీ అవడంతో నేనే రాజు నేను మంత్రి అనే తీరులో కాంట్రాక్టర్లు అందిన కాడికి దోచుకునే క్రమంలో నాణ్యత పాటించకుండా తాను ఇష్టానుసారంగా సీసీ రోడ్డును పోయడం జరిగింది. చకచక పనులు పూర్తి చేసి బిల్లులు తెచ్చుకునే పనిలో ఉన్నారు ఈ కాంట్రాక్టర్లు. ప్రభుత్వం రూ. 27 లక్షల నిధులు కేటాయించి పుణ్యపూర్ కెనాల్‌పై ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలనే ఉద్దేశంతో నిధులను కేటాయిస్తే ఈ కాంట్రాక్టర్ల జేబులు నిండేలా పోస్తున్నారు. ఇలాంటి కాంట్రాక్టర్లు ఉన్నంతకాలం ప్రభుత్వ సొమ్ము నేలపాలు కావాల్సిందే. చూసి చూడనట్లు సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు ఆఫీస్‌లలో కూర్చొని గుమస్తాలతో పనిచేయిస్తున్నారు. ప్రజలు ఏమైపోతే నాకేమిటిలే, నాకు రావాల్సిన సొమ్ము వచ్చిందిగా అనే తీరులో కాంట్రాక్టర్లు ఉన్నారు. కనీసం 20 సంవత్సరాలు వరకు ఉండేలా పోయవల్సిన రోడ్లన్నీ నెలలు గడిచేసరికి పగిలిపోతుంటే పట్టించుకునే నాధుడే లేకపోయి..! అధికారులు ఇప్పటికైనా గుర్తించి ఇలాంటి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని శాంతినగర్ వాసులు ఆరోపిస్తున్నారు.

## డాక్టర్ మట్టా దయానంద్ పరామర్శలు



కల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త
కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు షేక్ జాని (మేస్త్రి) ఇటీవల అనారోగ్య కారణాలతో తిరువూరులో గల బాలాజీ మల్టీ స్పెషాలిటి హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ సోమవారం ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు. అలాగే కల్లూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దారా రంగ తండ్రి దారా గాంధీ పార్థీవదేహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, లక్కినేని కృష్ణ, మైనార్టీ నాయకులు తురాబ్ అలీ, రాజబోయిన శ్రీను, తోట సుబ్బారావు, ప్రవీణ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిండికేట్ దోపిడిని అరికట్టాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



ఇల్లెందులో మద్యం సిండికేట్‌ను అరికట్టాలని భాజపా జిల్లా అధికార ప్రతినిది దోమల మహేశ్ డిమాండ్ చేశారు. ఇల్లెందులో సిండికేట్ ముఠాగా ఏర్పడి మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పొడుస్తుందని అన్నారు. వైన్స్ షాపులలో బ్రాండెడ్ మద్యాన్ని బెల్టుషాపులకు తరలిస్తూ సాధారణ, అధిక ధరలతో కూడిన మద్యాన్ని మాత్రమే అందుబాటులో ఉంచుతున్నారని అన్నారు. మద్యం మొత్తాన్ని బెల్టుషాపులకు తరలిస్తూ ఎమ్మార్పీ కంటే రూ.20 కు విక్రయాలు చేస్తున్నారని అన్నారు. మద్యం సిండికేట్ మాఫియా బహిరంగంగానే బెల్టుషాపులకు మద్యాన్ని తరలిస్తూ దందా చేస్తుంటే సంబందిత శాఖ అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తూ మధ్యతరగతి ప్రజల జేబులకు చిల్లులు పడేలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ఇల్లెందులో మద్యం సిండికేట్‌ను అరికట్టాలని డిమాండ్ చేశారు.

## నేరాలు-దారుణాలు

## ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



.మధిర డిసెంబర్ 23 ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ పరిధిలోని క్రిస్టియన్ కుటుంబాలకు విందును ఏర్పాటు చేసింది. సోమవారం పట్టణంలోని ..రెడ్డి గార్డెన్ లో ఏర్పాటుచేసిన సెమీ క్రిస్మస్ వేడుకలో తహసీల్దార్ రాళ్ల బండి రాంబాబు, మున్సిపల్ ఛైర్ పర్సన్ మొండితోక లత, వైస్ ఛైర్పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, రూరల్ ఎస్సై లక్ష్మి భార్గవి, కమిషనర్ సంపత్ కుమార్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు సమక్షంలో కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్ల ఫెలోషిప్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ చావా వేణు, దారా బాలరాజు, పాటిబండ్ల సత్యంబాబు, ఎర్రగుంట లక్ష్మీ రమేష్, సూర్యదేవర కోటేశ్వరరావు, బొబ్బిళ్ళపాటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవాలి



గుండాల, ప్రభాతవార్త:
కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, కళాశాలలో పనిచేస్తున్న సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు గత పదిరోజులుగా సమ్మె చేస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు తరగతులు జరగక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పీడీఎస్‌యూ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి బాణోత్ నరేందర్ అన్నారు. సోమవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కేజీబీవి భవనం ఎదుట తల్లిదండ్రులతో కలసి ఆందోలన చేపట్టారు. గత పదిరోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగులు సమ్మె చేస్తున్న తరుణంలో పాఠశాల, కళాశాలలో తరగతులు జరగడం లేదన్నారు. ఇప్పటికే వార్షిక పరీక్షల తేదీలు సైతం ప్రకటించన నేపథ్యంలో తరగతులు నిలిచిపోయిన తరుణంలో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఉద్యోగుల సమస్యలను త్వరితగతని పరిష్కరించి విద్యార్థులకు విద్యాభోధన జరిగేలా విద్యాశాఖ, ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు విద్యకు దూరమవుతున్న తరుణంలో విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని ఇప్పటికైనా స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హెమంత్, భవాని, అఖిల, సింధు,నవ్య, బిందు పాల్గొన్నారు.

## ఘనంగా పీవీ వర్ధంతి వేడుకలు

పెనుబల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త



మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు వర్ధంతి వేడుకలను వీయం. బంజర్ రింగ్ సెంటర్లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పివి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, కాక వెంకటేశ్వర్లు, మిట్టపల్లి కిరణ్‌కుమార్, బొర్రా కోటేశ్వరరావు, వంగా నిరంజన్ గౌడ్, మేకతొట్టి కాంతయ్య, గోదా చెన్నారావు, గోగినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వాలి

**-తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ,నిరసన**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీలందరికీ ఆంక్షలు లేని షెడ్యూల్ తెగ కుల ధ్రువీకరణ పత్రాలను ఇవ్వాలని అదేవిధంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలి ఇచ్చి త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జాతీయ నాయకులు మాజీ ఎంపీ మీడియం బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఐ (ఎం) పార్టీ కార్యాలయం నుండి భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి పలు షరతులతో కూడిన మెమోరాండంను ఐటీడీఏ కార్యాలయంలో అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనోపాధి కోసం ఛత్తీస్‌ఘడ్ ప్రాంతం నుండి



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు వచ్చి 50 ఏళ్లగా దండకారణ్యంలో ఎటువంటి వసతులు లేకుండా జీవనం సాగిస్తున్న వలస ఆదివాసీల పట్ల నాడు కేసీఆర్ ప్రభుత్వం నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను వెలగబోస్తున్నాయని విమర్శించారు. భారత రాజ్యాంగం ప్రకారం భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్క వ్యక్తి ఏ రాష్ట్రంలోనైనా తాను జీవించే హక్కు ఉందని ఆయన గుర్తు చేశారు. సగటు మానవుడికి ఉండే హక్కులను పాలకులు తెలుసుకొని పాలించాల్సి ఉందని హితవు పలికారు. చత్తీస్గడ్ లో ఉన్న కఠినమైన కొన్ని సమస్యల వలన 50 సంవత్సరాల క్రితం వచ్చి ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసీలకు 2021 వరకు షెడ్యూల్ తెగ కుల ధ్రువీకరణ పత్రాలను ఇచ్చి ఇప్పుడు ఇవ్వకపోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర ఉందని ఆయన విమర్శించారు. తమ సమస్యలు పరిష్కరించాలని గిరిజన జండా చేతిలో పట్టి పిల్లా జిల్లా తేడా లేకుండా చంటి పిల్లలతో సైతం వందలాదిగా తరలివచ్చిన ఆదివాసి గిరిజనుల నినాదాలతో ఐటీడీఏ పరిసర ప్రాంతాలు దద్దరిల్లిపోగా వలస ఆదివాసీల సమస్యలు పరిష్కారం ఇచ్చే అంతవరకు ఉద్యమాన్ని వీడేది లేదని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సున్నం గంగ, మడివి రమేష్ గౌరీ, నాగేశ్వరరావు, కొమరం కాంతారావు, ఉప గోవర్ధన్ కారం నరేష్, కొమరం చంటి, దొడ్డి హరి, నాగవర్మ, బాబురావు, కోసం లక్ష్మయ్య, పోడియం పవన్, సిఐటియు నాయకులు ఎంబీ నర్సారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం స్వామి, కనితి సీత, కూసుం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## ఈ సారైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన మాఢవీధుల అభివృద్ధి కొరకు ఇండ్లు కోల్పోతున్న బాధితులతో సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో దామోదర్‌రావు బాధితుల తమ అభ్యంతరాలను తెలపాలని కోరారు. బాధితులు మాట్లాడుతూ .. భద్రాద్రి దేవస్థాన అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, కానీ గతంలో రామాలయం అభివృద్ధి పేరుతో భూమిని సేకరించారని, దేవాలయ అభివృద్ధి జరగకపోగా నష్టానికి తగ్గ నష్టపరిహారం అందించలేదని వాపోయారు. ఈ సారైనా ఇచ్చిన హామీ ప్రకారం మంచి ప్యాకేజీ నష్టపరిహారం చెల్లించి మాకు న్యాయం చేయాలంటూ వేడుకున్నారు. గ్రామసభలో తహసిల్దార్ శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో భవానీల ఇరుముడి కార్యక్రమం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని సున్నంబట్టి, దుమ్ముగూడెం తదితర గ్రామాలకు చెందిన దీక్షా స్వాముల ఇరుముడి కార్యక్రమం సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనేకమంది భక్తులు, కుటుంబసభ్యులతో కలిసి ఇరుముడి కార్యక్రమం నిర్వహించి భవాని దీక్ష విరమణకు భవానీ దీక్షాపరులు విజయవాడకు బయలుదేరి వెళ్ళారు.

## శ్రీసమ్మక్కసారలమ్మ ఆలయ నిర్మాణానికి సిమెంట్ వితరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ గ్రామమైన కొత్తనారాయణరావుపేట గ్రామంలో వెలసి ఉన్న శ్రీసమ్మక్కసారలమ్మ, శ్రీకాళికాదేవి నూతన ఆలయ నిర్మాణానికి లక్ష్మీనగరం గ్రామానికి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్య, ప్రముఖ కళాకారుడు నాగేందర్‌రెడ్డి ఆలయ నిర్మాణం కోసం 20 సిమెంట్ కట్టలను సోమవారం ఆలయ ప్రతినిధులకు అందించారు. గత ఎన్నో సంవత్సరాలుగా పేరు ప్రసిద్దలు గాంచిన కొత్తనారాయణరావుపేట గ్రామంలో ఉన్న శ్రీసమ్మక్క సారలమ్మకు నూతన ఆలయ నిర్మాణాన్ని దేవరబాల కుర్సం బాయమ్మ, వనదేవత పూజారి కుర్సం సోమయ్య, నిర్మాణాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా తన వంతు సహాయంగా ఆలయానికి సిమెంట్ కట్టలు వితరణ చేస్తున్నట్లు నాగేందర్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఇటీవల జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఈ ప్రాంతాన్ని సందర్శించి పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని పూనుకోవడంతో ఈ ప్రాంతంలో తరతరాలుగా వెలసి ఉన్న దేవాలయ అభివృద్ధి కూడా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఈ ఆలయ అభివృద్ధిపై ఒక వినతిపత్రాన్ని సమర్పిస్తున్నట్లు దేవరబాల కుర్సం బాయమ్మ తెలిపారు.

## చెల్లని చెక్కు కేసులో వ్యక్తికి 6నెలల జైలు శిక్ష,జరిమానా

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ కోర్టు జడ్జి వి.శివనాయక్ సోమవారం చెల్లని చెక్కు కేసులో ఆరు నెలలు జైలు శిక్ష, రూ.5లక్షల జరిమానా విధించారు. వివరాలలోకి వెళితే ... కల్లెం వీరాంజనేయులు వద్ద రాంశెట్టి శ్రీను(ఐటీసీ ఎంప్లాయ్ సారపాక) రూ.5 లక్షల చెక్ హామీగా పెట్టి రూ.5లక్షల తీసుకున్నాడని, ఆ చెక్‌ను బ్యాంకులో వేయగా చెక్ బౌన్స్ అయ్యిందని, సదరు కల్లెం వీరాంజనేయులు కోర్టులో కేసు వేశారు. ఈ సందర్భంగా కోర్టులో వాదపవాదములు అనంతరం ముద్దాయి రామ్ శెట్టి శ్రీనుకు న్యాయమూర్తి శివనాయక్ ఆరు నెలలు జైలు శిక్ష, రూ.5లక్షల నష్టపరిహారం విధించారు. ఫిర్యాదు దారుని తరుపున న్యాయవాది ముత్యాల కిషోర్ కేసును వాధించారు.

## సీఆర్‌టీల సమ్మెకు పీడీఎస్‌యూ మద్దతు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని ఐటిడిఏ కార్యాలయం ముందు ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ టీచర్లు (సీఆర్టీ) రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సమ్మెకు మద్దతు పిడిఎస్‌యు డివిజన్ కార్యదర్శి మునిగేలా శివప్రశాంత్ సోమవారం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా శివప్రశాంత్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో,అదేవిధంగా టీచర్లకు జీతభత్యాలు ఇచ్చే దాంట్లో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ జిల్లాల్లో పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్య అందరికి అందించడంలో ముందుండే కాంట్రాక్ట్ టీచర్లకు గత ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ టీచర్లని పర్మినెంట్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్పినా రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమలు చేయకుండా టీచర్లని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం. ఇప్పటికైనా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ టీచర్స్ వారితో చర్చలు చేసి వల సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం చేయని యెడల పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆశ్రమపాఠశాల విద్యార్థుల్ని కూడగట్టి రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కేంద్ర హోం శాఖ మంత్రి అమిషా దిష్టిబొమ్మ దగ్ధం

సారపాక, ప్రభాతవార్త : సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను సోమవారం తగలబెట్టారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ మంత్రి అమీషా రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ పై పార్లమెంట్లో చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బూర్గంపాడు మండల కేంద్రంలో దిష్టిబొమ్మని దాహనం చేయటం జరిగిందని అంబేద్కర్ రాజ్యాంగంలో అన్ని జాతులకు సమానత్వం ఉండాలని, ప్రతి పౌరులకి హక్కు కల్పిస్తూ రాసిన రాజ్యాంగం అంబేద్కర్‌ని అవమానించడం చాలా దారుణమని మండిపడ్డారు. బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం అనేక కుట్రలతో రాజ్యాంగాన్ని లేకుండా చేయాలనే మను ధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకురావాలని చూస్తున్నా బిజెపి అనేక కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బిజెపి ఇలాంటి మత ఘర్షణలు పెట్టే మత పార్టీలని ప్రజల నుంచి దూరంగా ఉంచాలని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, పాండవుల రామనాథం, ఎస్కే అబిదా, భయ్యా రాము, మాజీ జడ్పిటిసి భూపాల్ నరసింహారావు, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



*కొత్తగూడెం, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:*

జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అధికారులు పూర్తిస్థాయిలో సహకరించి టీఎస ఐపాస్, టీప్రైడ్ కింద అర్హమైన పరిశ్రమలకు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన టీఎస్ ఐపాస్, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని అధికారులతో కలిసి నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపనకు జిల్లా ఎంతో అనుకూలంగా ఉందని, దీంతో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలను స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. వారికి అన్ని రకాల అర్హతలుంటే త్వరితగతిన అనుమతులివ్వాలని సూచించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా టీఎస్ ఐపాస్, టీప్రైడ్ కింద పీఎం ఈజిపి, పీఎం ఎఫ్ఎంఈ, ముద్ర రుణాలు వంటి పథకాలు మరియు డీఆర్డీఏ ద్వారా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పరిశ్రమలు స్థాపించాలన్నారు. టీ ప్రైడ్ పథకం ద్వారా 35 శాతం, 45 శాతం సబ్సిడీ పొందవచ్చు అన్నారు. అలాగే టీఎస్ ఐపాస్ కింద పరిశ్రమలకు కావాల్సిన వివిధ అనుమతులు మంజూరు, పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో మినీ రైస్ మిల్ లు, చేపల పెంపక యూనిట్లు, ఆయిల్ ఫార్మ్స్, మేజ్ పరిశ్రమలు, కులవృత్తులకు చేయూత, రవాణా వాహనాలు తదితర పరిశ్రమంలో జిల్లా లో ఏర్పాటు చెయ్యాలని తద్వారా గిరిజనులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. అదేవిధంగా అశ్వాపురం భారజాల కర్మాగారం అణు జల ఉత్పత్తి అనంతరం మిగిలిన నీటిని వృధాగా వదిలేస్తున్నారని, ఆ నీటిలో ఎంతో పోషక విలువలతో కూడుకుని ఉంటాయి కాబట్టి ఆ నీటి ఉపయోగంతో మినరల్ వాటర్ ప్లాంటును స్థాపించడం ద్వారా స్థానిక గిరిజనులు అభివృద్ధి చెందవచ్చు అన్నారు. అదేవిధంగా కర్మాగారంలో ఫ్లై యాష్ ను ఉపయోగంతో ఇటుకల తయారీ పరిశ్రమలను నెలకొల్పటానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గిరిజనులకు అందించే రుణాల పైన అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి తిరుపతయ్య, ఐపిఓ పృథ్వి, జిల్లా ఫైర్ అధికారి క్రాంతి కుమార్, జిల్లా మైనింగ్ అధికారి దినేష్, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ అధికారి రమేష్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి

# వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## - గ్రీవెన్స్‌డేలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్

*కొత్తగూడెం, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:*

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు





కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సైనిక్ పూరి రామాంజనేయ నగర్ కాలనీ వాసులు తమ కాలనీ నందుగల పల్లె ప్రకృతి వనం ఎదురుగా వున్న మూడు ప్లాట్లు గత 20 సంవత్సరాలుగా ఖాళీగా ఉండటం వలన అవి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారినవి అని, సదురు ప్లాటు యజమానులు గత 16 సంవత్సరాలుగా పట్టించుకకోకపోవడం వలన ఆ యొక్క ప్లాట్లు అడవిని తలపించుచున్నాయని, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తగు చర్యలు తీసుకోవాల్సిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి ఈ సెక్షన్స్ సూపరింటెంట్ కు ఎండార్స్ చేశారు. అశ్వాపురం మండలం మల్లెల మడుగు గ్రామానికి చెందిన బేతంపూడి పూర్ణ, టేకులపల్లి మండలం బద్దుతండ గ్రామపంచాయతీకి చెందిన కత్తుల సురేష్, చుంచుపల్లి మండలం త్రీ ఇంక్లైన్ గ్రామానికి చెందిన ధనలక్ష్మి, పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతి నగర్ మూడవ



వార్డులో నివాసం ఉంటున్న పేటేటి వెంకటేశ్వరరావులు ధరఖాస్తులను అందజేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

*రుద్రంపూర్, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:*

మండలంలోని దంబాద్ పంచాయతిలో ఉన్న సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రెవరెండ్ ఫాదర్ బట్టు జయరాజ్, ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ జార్జి రెడ్డి, బ్రదర్ అభిలాష్ విచ్చేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఎల్‌కేజీ, యూకేజీ తరగతులకు నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగాబహుమతులు అందజేశారు. ఎస్‌వోఏపీసీహెచ్ (హైదరాబాదులోని పంజాగుట్ట)అందుల సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధ ఆశ్రమం కోసం వీరికి ఆర్థిక సేకరణ భాగంగా సెయింట్ జోసెఫ్ హై స్కూల్ యాజమాన్యాన్ని ఆశ్రయించారు. స్కూల్ యాజమాన్యం ఆర్థిక సేకరణలో ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులను భాగస్వామ్యం చేసి రూ.3 లక్షలు స్కూల్ తరఫునుండి అందుల సొసైటీ వారికి నగదు పాఠశాల ఆవరణంలో ఈరోజు అందజేయడం




జరిగింది. క్రిస్మస్ సందర్భంగా స్కూల్ ఆధ్వర్యంలో 200 బెడ్‌షీట్లను రోడ్డు పక్కన ఉన్న అనాథ వృద్ధులకు పంపిణీ చేస్తామని ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## తానా ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ



*టేకులపల్లి, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:*

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ఆధ్వర్యంలో ఈరోజు టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. అమెరికాలో స్థిరపడిన కొత్తగూడానికి చెందిన తూనుగుంట్ల శిరీష తానా ఫౌండేషన్ ద్వారా అమెరికా నుంచి ఈ స్కూల్ బాగ్స్ సమకూర్చారు. బొమ్మనపల్లి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ పొగాకు లక్ష్మి, హెచ్ ఎం, ఎం. జ్యోతిరాణి, టీచర్ జర్పల పద్మ, ఎన్నారై పేరెంట్స్ కమిటీమెంబర్ మిట్టపల్లి పాండురంగారావు, కొత్తగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడుకొదుమూరి శ్రీనివాసరావు, కొత్తగూడెం ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కంభంపాటి రమేష్, ఎన్నారై ఫౌండేషన్ ప్రోగ్రామ్స్ కమిటీ మెంబర్ లగడపాటి రమేష్, కొర్రా శ్రీను, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్‌మస్ వేడుకలు



*ములకలపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*

మండల కేంద్రం ములకలపల్లిలో గల జీవనజ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సెమీ క్రిస్‌మస్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ జయంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్రిస్‌మస్ కేక్‌ను కట్‌చేసి అందరికి క్రిస్‌మస్ శుబాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు వివిధ వేషధారనలతో అలరించాయి. ప్రిన్సిపాల్ జయంత్ క్రిస్‌మస్ ఔన్నత్యాన్ని వివరించారు. ఏసు క్రీస్తు జన్మదినంకు సంబంధించి విద్యార్థులచే పలు కళారూపాలను ప్రదర్శింపచేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ బెనూషియా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వం ఉంచిన 20 ట్రాక్టర్‌ల ఇసుక సీజ్

*ములకలపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*



ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకన తహశీల్దార్ పుల్లారావు సీజ్ చేశారు. మండల పరిధిలోని సీతారాంపురం మైదాన ప్రాంతంలో ఇసుక అక్రమ నిల్వలు ఉన్నాయన్న సమాచారం మేరకు తహశీల్దార్ పుల్లారావు ఆ ప్రాంతాన్ని పరిశీలించి అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన 20 ట్రాక్టర్‌ల ఇసుకను సీజ్‌చేశారు. అనంతరం రెవెన్యూ కార్యాలయానికి ఇసుకను తరించనున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో గిర్దావర్ భద్రునాయక్, రెవెన్యూ సిబ్బందిరాధ పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయండి

బోనకల్. ప్రభాతవార్త,,

మండలం పరిధిలోని నారాయణ పురం గ్రామం లో గల ఉద్యమ కాలంలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన తెలంగాణా తల్లి విగ్రహానికి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు రాష్ట్ర మాజీ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు బోనాకల్ మండల తీళిళీ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేయటం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీల పేరుతో 600 అబద్ధాలు ఆడి అధికారం లోకి వచ్చి గ్యారంటీల అమలు తుంగలో తొక్కి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశ పెట్టిన ప్రజాదరణ కలిగిన సంక్షేమ పథకాలు నిలిపి వేసి రాక్షస ఆనందం పొందుతూ విగ్రహాల మార్పు, అక్రమ కేసులు, పేదల, ఇళ్ల కూల్చివేతలు, కక్ష సాధింపు చర్యలు తప్ప రాష్ట్రానికి చేసింది ఏమీలేదు అని, దేశం లోనే పెట్టుబడులకు వ్ని:1 గా నిలయం ఐన రాష్ట్రాన్ని అదో పాతాలని పంపే పెద్ద అసమర్ధ పాలన తెలంగాణా రాష్ట్రం లో జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, రైతు నాయకులు వేమూరి ప్రసాద్, మాజీ శ్రీగిది కొండ, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరావు, మండల నాయకులు కాకాని



శ్రీనివాసరావు, పార ప్రసాద్ శీది సెల్ నాయకులు గద్దల వెంకటేశ్వరరావు, కనకయ్య,మాజీ సర్పంచ్ జెర్రి పోతుల రవీంద్ర , కొనకంచి నాగరాజు, కంచర్ల అచ్చయ్య, ఎనమద్ది శ్రీను,కొండ, చిట్టి మోతు నాగేశ్వరావు, వీరబాబు, బాబు, రాధాకృష్ణ, రూబీన్ తదితర మండలంలో వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# చిరస్మరణీయుడు తమ్మారపు భద్రయ్య

బోనకల్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, అమరజీవి తమ్మారపు భద్రయ్య చిరస్మరణీయుడని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలంలోని గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు తమ్మారపు భద్రయ్య 11వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ తమ్మారపు భద్రయ్య అనేక కమ్యూనిస్టు ఉద్యమ పోరాటాల్లో కీలక భూమిక పోషించరని అన్నారు. సోదరుడు సిపిఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా తమ్మారపు గోవిందు నాడు అనేక పోరాటాలు నిర్వహించారని, ఆయన అడుగుజాడల్లో భద్రయ్య పనిచేశారని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన సమయంలో రహస్య జీవితాన్ని కొండపల్లిలో గడిపిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. గోవిందాపురం (ఎల్) భద్రయ్యను ఎన్నటికి మరువవదని, ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోని కమ్యూనిస్టు పార్టీలలో పనిచేయాలని సూచించారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే శత జయంతి వేడుకలను సిపిఐ



శ్రేణులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తమ్మారపు వెంకటేశ్వర్లు, సిపిఐ మండల సహాయ కార్య దర్శి ఆకెన, టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సోదర భావంతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలి.తహసీల్దార్

బోనకల్: ప్రభాతవార్త,

,కుల, మతాలకు అతీతంగా సోదర భావంతో క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ అన్నారు. మండల కేంద్రంలోని దివ్య దయాల్ వృద్ధుల ఆశ్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు, ప్రేమ విందు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పున్నం చందర్ మాట్లాడుతూ.. తమని తాము



ప్రేమించుకోవడంతో, పరుల పట్ల అప్యాయత, దయ, జాలి, తోటివారికి సాయం పడడమే ఏసు మార్గమని అన్నారు. సర్వ మతాలకు రక్షణగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎవరు కూడా మరో మతానికి సంబంధించి వ్యతిరేకంగా మాట్లాడే చర్యలను ప్రభుత్వం సహించబోదని అన్నారు. ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా చూస్తుందని, ప్రభుత్వం అందించే పథకాలు అందరికీ సమానంగా అందుతాయని అన్నారు. ప్రభుత్వ అందించే పథకాలను, సేవలను సద్వినియోగించుకోని ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రురావత్ రమాదేవి, ఎంఈఓ దామాల పుల్లయ్య, ఆస్ఐ గుగులోత్ లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు బిపి నాయక్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, టిఆర్ఎస్ నాయకులు యాకోబ్, మండల పాస్టర్ ఫెలోషిఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి స్వరూపుడు ఏసుక్రీస్తు...

### ఘనంగా సెమి క్రిస్టమస్ వేడుకలు....

చింతకాని

ప్రపంచ మానవాళిని స్వస్థతపరిచే దివ్య శాంతి స్వరూపుడు ఏసుక్రీస్తు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ కొనియాడారు. సోమవారం మండల పరిధిలో రైతు వేదిక కార్యాలయంలో పాస్టర్ల ఫెలోషిప్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా పువ్వాళ్ల మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న క్రైస్తవులందరికీ ముఖ్యమైన పండగ సెమీ క్రిస్మస్ అని ఈ పండగ క్రీస్తు జన్మదిన వేడుకగా చెప్పుకుంటారన్నారు. క్రీస్తు పుట్టిన పర్వదినాన ప్రతి డిసెంబర్ 25 తారీఖున క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటారన్నారు ఈ క్రిస్మస్ వేడుకలలో క్రైస్తవులు అర్ధరాత్రి ప్రార్థనలు



నిర్వహించి క్రీస్తు పుట్టిన రాత్రి12:30 గంటల సమయానికి పుట్టినరోజు వేడుకల కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతారనీ దీనికి ప్రతిరూపం క్రిస్మస్ వేడుకలు గా క్రైస్తవులు భావిస్తారన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అందరుకు అడ్వాన్స్ క్రిస్మస్ వేడుకలు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కూరపాటి అనంతరాజు చింతకాని ఎస్ఐ ఎస్.కె నాగులు మీరా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు మాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మడిపల్లి భాస్కర్ గౌడ్ నాయకులు కిలారి మనోహర్ మైనార్టీ మండల నాయకులు షేక్ మజీద్ పాస్టర్లు భాస్కర్ రావు సత్యపాల్ బాబురావు ఆయా గ్రామాల పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## విద్యార్థులకు ప్యాడ్లు, గైడ్స్ పంపిణీ



బోనకల్: ప్రభాతవార్త,,

స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రావినూతల జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ గైడ్స్ పంపిణీ చేశారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... మానవతా విలువలతో విద్యార్థులు ఉన్న స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ సెక్రటరీ డాక్టర్ చల్ల కోటయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణని పరిరక్షించాలని కోరారు, ఎంఇఓ పుల్లయ్య మాట్లాడుతూ.. స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ప్యాడ్స్ ,గైడ్స్ విద్యార్థులకు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసుకు , సెక్రటరీ చల్ల కోటయ్య లకు పాఠశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి .రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ వెంకటేశ్వర్లు ( ఎన్.వి.), జి .రవి, మహేష్,జ్యోతి,ప్రమీల, కుమారి, మంగతాయారు,లిడియా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన డిపిఓ ఆశాలత

ముదిగొండ ప్రభాతవార్త.



ముదిగొండ పరిధిలోని కమలాపురం,న్యూలక్ష్మీపురం గ్రామాలలో సోమవారం డిపిఓ ఆశాలత క్షేత్రస్థాయిలో పర్యటించారు,ఈసందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించి సెక్రెటరీలతో మాట్లాడారు,ఇండ్ల సర్వే యాప్ లో సాంకేతిక లోపాలు ఏమైనా తలెత్తుతున్నాయా,అని ఆమె అడిగి తెలుసుకున్నారు.లోపాలు లేకుండా సర్వే జాగ్రత్తగా నిర్వహించాలని ఆమె ఆదేశించారు.ఈకార్యక్రమంలో ఎంపీఓ వాల్మీకి కిషోర్,పంచాయతీ సెక్రటరీలు,సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.

మధిర డిసెంబర్ 23 ప్రభాతవార్త

✓ మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామ సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని సిరిపురం గ్రామానికి చెందిన వేమిరెడ్డి కిషోర్ రెడ్డి(38) అనే వ్యక్తి మృతి చెందాడు. చిరు వ్యాపారం చేసుకునే జీవనం సాగిస్తున్న ఇతను అయ్యప్ప మాలదారుడై రెండు రోజుల క్రితం శబరిమలకు వెళ్లి వచ్చినట్లు తెలిసింది. జమలాపురంలో ఉన్న భార్య వద్దకు వెళ్లి తన ద్విచక్ర వాహనంపై సిరిపురం కు వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిసింది. సంఘటన స్థలానికి చేరుకున్న రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# అరుదైన "అడవివాలుగా" స్వాధీనం

**-దుమ్ముగూడెం ఏజెన్సీ నుంచి భద్రాచలం వైపు తరలిస్తుండగా పట్టుకున్న అటవీ అధికారులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

అటవీ శాఖ అధికారుల దాడుల్లో అటవీ ప్రాంతంలో సంచరించే అరుదైన అడవివాలుగను కొందరు వ్యక్తులు తరలిస్తుండగా అటవీ శాఖ అధికారులు దాడి చేసి స్వాధీన పరుచుకున్నారు. వివరాలలోకి వెళితే ... దుమ్ముగూడెం మండలం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుంచి కొందరు అడవిలో సంచరించే అరుదైన జంతువు అడవి వాలుగను దుమ్ముగూడెం మండలం గౌరవరం పరిసర ప్రాంతాల్లో దాచి ఉంచి ఆదివారం అర్ధరాత్రి ఆటోలో భద్రాచలం తరలిస్తుండగా ... ఎఫ్‌డీవో సుజాత ఆధ్వర్య ంలో దుమ్ము గూడెం ఎఫ్ఆర్‌వో కమలా, పలువురు అటవీ శాఖ సిబ్బంది, దుమ్ముగూడెం క్రాస్‌రోడ్డు వద్ద దాడి చేసి అరుదైన జంతువును స్వాధీన పరుచుకున్నారు. ఫారెస్టు సిబ్బందిని చూడగానే ఆటోలో ప్రయాణిస్తున్న కొందరు పరారవ్వగా



ఆటో డ్రైవర్‌తో పాటు ఆటోలో అడవివాలు గను అటవీ శాఖ అధికారులు స్వాధీన పరుచు కుని భద్రాచలం డివిజన్ కార్యాల యానికి తరలిం చారు. అరుదుగా కనపడే అడవివాలుగా లక్షల్లో పలుకుతుందనే నానుడితో స్మగ్లర్లు ఈ అరుదైన జంతువును తరలించే క్రమంలో ఫారెస్టు అధికారులకు పట్టుపడ్డారు.

## సహాయం చేయడమే ప్రపంచ రోటరీ సభ్యుల లక్ష్యం

**-డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



రోటరీ క్లబ్ ఆఫ్ రివర్సైడ్ భద్రాచలం ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ లెక్ డిస్ట్రిక్ట్ మోయినా బాధ్ వారి సహకారం తో రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా 3150 తాజా మాజీ గవర్నర్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రూ.15వేల విలువ గల తోపుడు బండి ని, సోలార్ లైట్ ను అందించారు. ఈ సందర్భంగా డా.బూసిరెడ్డి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ ... ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబానికి కూరగాయలు అమ్ముకొనుటకు చిరు వ్యాపారం చేసుకుని జీవనం సాగించడానికి తోపుడు బండిని అందించడం జరిగిందని తెలియజేశారు. సమాజంలో సాయం కోసం ఎదురుచూసే వారికి సహాయం చేయడమే ప్రపంచ రోటరీ సభ్యుల లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ అధ్యక్షులు డాక్టర్ రమేష్ బాబు మడిపెద్ది, కార్యదర్శి గంజి సంపత్, ట్రెజరర్ ధనకొండ రాఘవయ్య పాల్గొన్నారు.

## విద్యార్థుల్లోని సామర్థ్యాలను వెలికి తీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

**-ఎంఈవో టి.రమ**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని జగదీష్‌కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి టి.రమ సందర్శించారు. 1,2వ తరగతుల విద్యార్థుల నోట్ బుక్స్‌ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ సారథ్యంలో జిల్లాలో అన్ని మండలాలకు అందచేసిన నోటు పుస్తకాలు విద్యార్థులకు ఉపయుక్తంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మూడో తరగతి విద్యార్థుల గణిత భోదనని పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీ.రమ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఉన్న అంతర్గత సామర్థ్యాలను వెలికి తీయాల్సి న బాధ్యత ఉపాధ్యాయులదే అని,విద్యార్థులకు సంబంధించిన అపార్ ఐడీ కార్డులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్, మండల స్ట్రాంగ్ టీచర్ రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేశానికి వెన్నుముక రైతులు

బూర్గంపహాడ్,ప్రభాతవార్త:

దేశానికి అన్నం పెట్టే రైతులు వెన్నుముక లాంటి వారిని ఆదర్శ రైతులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మొరంపల్లి బంజరు గ్రామంలో పలు మందుల కంపెనీ ఫీల్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో రైతు దినోత్సవ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. రైతులకు కండవల కప్పి గౌరవించారు. అనంతరం మాట్లాడుతూ ఆలు పెరగని కష్టజీవులు రైతులని, రైతు క్షేమంగా ఉంటే రాజ్యం క్షేమంగా ఉంటుందని అలాంటి రైతులు కష్టాల్లో ఉండకూడదని ప్రభుత్వాలు కూడా అన్ని రకాల ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. రైతే రాజన్న పదం నానుడి కాకూడదని అదే నిజం చేసి చూడాలని ప్రతి ఒక్కరి ఆకాంక్ష పండించే పంటలకు రోగాలు వచ్చిన వెంటనే మార్కెట్లో ఎలాంటి నివారణ మందు వచ్చిన వెంటనే కొనుగోలు చేసి రైతును తమ పంటను కాపాడుకోవడానికి తాపత్రం పడుతూ ఉంటాడని అలాంటి రైతుని ప్రతి ఒక్క గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్లు, కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, రైతు కైపు సుబ్బరామిరెడ్డి పలు పురుగుమందుల షాపుల ఫీల్డ్ ఉద్యోగులు తేజావత్ భాస్కర్, బుక్య హాను ముఖ్య శ్రీకాంత్ భానోత్ సురేష్, మాలోత్ దుర్గాప్రసాద్, బానోతు గాంధీ, రైతులు, తదితరులు పాల్గొన్నారు

## హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి

**-సిఐటియు ఆధ్వర్యంలో డీడీ మణెమ్మకు వినతి**

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ కాంట్రాక్ట్ వర్కర్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎం.బి నర్సా రెడ్డి డిమాండ్ చేశారు. ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఐటిడిఏ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎం.బి నర్సా రెడ్డి మాట్లాడుతూ .. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్నారని విమర్శించారు. గత ఐదు నెలలుగా వేతనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న గిరిజన కార్మికులను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఇది సరైన విధానం కాదని అన్నారు. చాలీచాలని వేతనాలతో కాంట్రాక్ట్ కార్మికులు ఒక నెల జీతం లేకపోయినా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులలో ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు వెంటనే కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడ్డం స్వామి, వి నాగరాజు, సంఘం నాయకులు హరిలాల్, మంగమ్మ, ఈశ్వర్, సుబ్బయ్య, సావిత్రి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## సర్వశిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి



13 రోజులుగా సమ్మె చేస్తున్న సర్వ శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. సమ్మెను పరిష్కరించకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ముఖ్యంగా విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని ఆయన తెలిపారు. కలెక్టరేట్ వద్ద సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులకు సోమవారం సిపిఐ పక్షాన పూర్తి మద్దతు తెలిపారు. ఆందోళన చేస్తున్న ఉద్యోగులను ఉద్దేశించి సురేష్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్వ శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని కాని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించడం తగదన్నారు. ముఖ్యమంత్రి తక్షణం జోక్యం చేసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని సురేష్ డిమాండ్ చేశారు. సర్వ శిక్షా ఉద్యోగుల శ్రమ దోపిడీ జరుగుతుందని వారిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని లేదంటే వేతన సవరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. విద్యా రంగ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇస్తున్న ప్రభుత్వం కస్తూర్బా, సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు. మద్దతు తెలిపిన వారిలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు, సిపిఐ నాయకులు నంబూరి శంకర్రావు ఉన్నారు.

## జీకే ఎఫ్ ఆగ్రో ఫారెస్ట్రీలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త




మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో గల, "జీ.కే.ఎఫ్ ఆగ్రో ఫారెస్ట్రీ" ఆఫీసు నందు, రైతు దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు . రైతులను సుబ్బిరామి రెడ్డి ,నర్సి రెడ్డి ,సక్రం ,లక్ష్మి ,రజియా లను సన్మానించారు.ఈ సందర్భంగా నర్సి రెడ్డి మాట్లాడుతూ, రైతు కుటుంబం నుంచి వచ్చిన చరణ్ సింగ్ ని స్మరించుకుంటూ, వారు రైతులకు చేసిన సేవలకు గుర్తుగా ఆయన జన్మదినం డిసెంబర్ 23న కిసాన్ దివస్ జాతీయ రైతు దినోత్సవంగా భారత దేశంలో ప్రతి సంవత్సరంజరుపుకుంటున్నామని, రైతు లేనిదే మనిషి లేడు, రైతే దేశానికి వెన్నుముక, రైతు అహర్నిశలు కష్టపడితే తప్ప మనం తినే కంచంలోకి అన్నం రాదు అని, ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా కడుపు నిండా అన్నం తింటున్నామంటే అది రైతు వల్లే సాధ్యమవుతుంది అని, దేశాన్ని రక్షించే జవానులకు ఎంత ప్రాముఖ్యత ఉందో.. పట్టెడన్నం పెట్టే రైతన్నలకు కూడా అంతే ప్రాముఖ్యత ఉంది, అని అందుకే జై జవాన్.. జై కిసాన్ అనే నినాదం యావత్ భారతవనిలో వినిపిస్తుంది అని రైతు గురించి కొనియాడారు. ప్రస్తుతం దేశంలో రాష్ట్రంలో రైతు గురించి మరిన్ని ప్రోత్సాహక పథకాలను ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రజియా ,లలిత , జి.కే.ఎఫ్ బృంద సభ్యులు ,ఇతర రైతులు పాల్గొన్నారు.



## 50 కేజీ ల ప్లాస్టిక్ కవర్లు సీజ్

### యాజమానికి రూ 10వేలు ఫైన్

**ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 23 ప్రభాత వార్త**

39 డివిజన్ శివాలయం బజార్ నందు కంచర్ల.కిషోర్ షాప్ నందు ప్లాస్టిక్ రైడింగ్ చేయగా 50 కిలోల నిషేధించబడిన 120+ మైక్రాన్స్ లోపు ఉన్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ దొరకడం జరిగినది ఆయజమానికి 10,000 పెనాల్టీ విధించడం జరిగినది ఇంకా ఎవరి దుకాణం లో అయినా ఇలాంటి నిషేధించబడిన సింగిల్ యూస్ ప్లాస్టిక్ ఉన్న యెడల జరిమానా మున్సిపల్ శానిటేషన్ సూపర్వైజర్ సాంబయ్య, మున్సిపల్ ఇన్స్పెక్టర్ మల్లయ్య జవానులు రమేష్ తెలియజేయునది. ఈ రైడింగ్ నందు సూపర్వైజర్ సాంబయ్య గారు సానిటరీ ఇన్స్పెక్టర్ మల్లయ్య జవాన్లు బంగారి ,ఫణి కుమార్ దుర్గాప్రసాద్ రమేష్ రాంబాబు, డి ఆర్ ఎఫ్ టీం పాల్గొనడం జరిగినది.

## సామూహిక అనఘాష్టమి వ్రతాలు

### అనంతరం అన్నప్రసాద వితరణ

**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 23 ప్రభాతవార్త:**



ఖమ్మం నగరం 45వ డివిజన్ మామిళ్ళగూడెం బస్ డిపో రోడ్ లో గల శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణమండపంలో సోమవారం (మార్గశిర బహుళ అష్టమిని) పురస్కరించుకుని అవధూత దత్తపీఠాధిపతి పరమపూజ్య జగద్గురు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ మరియు కరకమల సంజాతులు దత్తపీఠ ఉత్తరాధిపతులు పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ వార్ల దివ్య అనుగ్రహ ఆశీస్సులతో ఉదయం శ్రీ దత్తాత్రేయ అనఘాష్టమి వ్రతాలు ఘనంగా జరిగాయి. ఉదయం గురువందనము , గురు పాదుకాపూజ, పాదుకలకు పంచామృతాభిషేకము, అష్టోత్తర శతనామార్చన, నీరాజన మంత్రపుష్ప ములు జరిగాయి. అనంతరం అన్నదాన ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కోనా గోవిందరావు, వజినేపల్లి నరసింహారావు , బిజ్జాల ఈశ్వరరావు, పెరుగు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సామూహిక అనఘాష్టమి వ్రతములలో అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో సుమారుగా 600 మంది భక్తులు పాల్గొని విజయవంతం చేశారు .

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో త్రివేణి

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 23, ప్రభాతవార్త:**



డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాఠశాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో రంగు కాగితాలతో నక్షత్రాలతో అలంకరించి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. త్రివేణి పాఠశాలలో అన్ని రకాల పండుగలు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తద్వారా సోదర భావం పెరుగుతూ ఉంటుంది అని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భగవంతుని నమ్ముట అన్నిటినీ సాధ్యం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రిస్మస్ తాత, ఏంజిల్స్ వేషధారణ లో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఆటలు పాటలు నాటికల రూపంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పాస్టర్ ప్రసాద్ మాట్లాడుతూ పండుగలు అంటే ఉత్సవాలు కాదని అందులో ఉండే సారాన్ని తెలుసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా త్రివేణి సంస్థ లో పని చేస్తున్న అయాలు , సెక్యూర్టీ సిబ్బంది అందరికీ బట్టలు, గిఫ్ట్స్ ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు త్యాగం సమాజానికి ఆదర్శం

### తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ, మోదుగు వేలాద్రి ఖమ్మం టి ఎన్ జి ఓ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**ఖమ్మం, డిసెంబర్ 23, ప్రభాత వార్త**




యేసుక్రీస్తు చూపిన ప్రేమ, ఆయన త్యాగం ఈ సమాజానికి ఎంతో ఆదర్శమని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ, మోదుగు వేలాద్రి లు అన్నారు. ఖమ్మం జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి శ్రీనివాసరెడ్డి లు పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యేసుక్రీస్తు చూపిన మార్గం శాంతి మార్గమని, అందుకే ఆయనను కరుణామయుడు అంటారని అన్నారు. ఆయన చూపిన మార్గాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు అందరూ క్రిస్మస్ కేకును ఒకరి కొకరు తినిపించి ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి అరుణ, జిల్లా డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, మైనింగ్ ఏడి రావూరి సాయినాథ్, జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి, ల్యాండ్ సర్వే ఎడి శ్రీనివాసరావు, డిపిఓ శ్రీనివాస్, డీఈవో సోమశేఖర్ శర్మ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్ బాబు, మిషన్ భగీరథ జిల్లా అధికారిని పుష్పలత, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీలత, జిల్లా హౌసింగ్ ఈఈ శ్రీనివాస్, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం బాధ్యులు కొణిదేన శ్రీనివాసరావు (బుల్లెట్), గుంటపల్లి శ్రీనివాసరావు, జెడ్ఎస్ జైపాల్, తాళ్లూరి శ్రీకాంత్, కోణార్, ఆయుష్ సగ్గుర్తి ప్రకాష్, వెంకన్న, ఎర్ర రమేష్, శంకర్, శ్రీనివాసరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా బాధ్యులు, ప్రభుత్వ డ్రైవర్ల సంగం ఖమ్మం జిల్లా బాధ్యులు, జిల్లా గెజిటెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వజ్ఞలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 23, ప్రభాత వార్త:**




ఖమ్మం నగరంలో వి.డి.వోస్ కాలనీలో సర్వజ్ఞ పాఠశాలలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.నక్షత్రాల వెలుగులో, దేవదూతల ప్రకాశంలో, పశువుల పాకలో లోకాన్ని రక్షించటం కోసం, పాపాన్ని విమోచించటం కోసం రిక్తునిగా జన్మించిన యేసుక్రీస్తు జననం యావత్ ప్రపంచానికి శుభదినం. ఈ శుభదినాన్ని వి.డి.వోస్ కాలనీ సర్వజ్ఞ పాఠశాలలో కళ్ళకు కట్టినట్లు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నీలిమ, ఆర్.వి నాగేంద్రకుమార్ పాల్గొన్నారు. పశువుల పాక, క్రిస్మస్ ట్రీలతో, నక్షత్రాలతో, దేవదూతల వేషధారణలతో చిన్నారులు ప్రాంగణమంత క్రీస్తు జన్మస్థలాన్ని తలపించేలా అలంకరించారు. చిన్నారులు శాంతాక్లాస్ వేషధారణతో తోటి స్నేహితులకు బహుమతులు పంచారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు క్రిస్మస్ పండగ విశిష్టతను ఏసుప్రభు ప్రేమ, త్యాగ నీతిని విద్యార్థులకు వివరించారుఈ ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## గొప్ప సంస్కర్త మాజీ ప్రధాని పివి

### పీవీ నరసింహారావు వర్ధంతి సభలో డి సి సి అధ్యక్షులు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

డిసెంబర్ 23 మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గొప్ప ఆర్థిక సంస్కర్త అని ఆధునిక దార్శనికుడు అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రసాద్ అన్నారు. పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఐ ఎన్ టి యు సి మహిళా,కిసాన్,మైనారిటీ అద్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య,కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు మద్దినేని రమేష్,కమతం రామక్రిష్ణ, జిల్లా ఓ బి సి ఉపాద్యక్షులు గజ్జెల్లి వెంకన్న,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,గజ్జి సూర్యనారాయణ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు కొట్టేముక్కల నాగేశ్వరరావు,నగర ఓ బి సి సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్,నగర కాంగ్రెస్ నాయకులు బోజెడ్ల సత్యనారాయణ, తూములూరి లక్ష్మి నరసింహరావు, చల్లా ప్రతిబారెడ్డి, లక్ష్మి,తిరుమలశెట్టి జయప్రకాష్ నాయుడు,బోయిన వేణు,బచ్చలికూర నాగరాజు,జెరిపోతుల అంజనీ కుమార్, భూక్యా సురేష్ నాయక్,వీరయ్య గౌడ్, రమణ, బండి నాగేశ్వరరావు, సరిత,బ్రహ్మారెడ్డి యాసబోయిన శ్రీశైలం తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 23 ప్రభాత వార్త**




అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను కాలయాపన లేకుండా అమలు చేయాలని సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలు అమల్లో పేదలకు గృహ నిర్మాణ పథకం వితంతువులు, వృద్ధులు వికలాంగులు పెన్షన్లు పెంపుదల ఊసే లేదన్నారు. డబల్ బెడ్ రూమ్ దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వం ను. ఎన్నికల్లో ఓడించారని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్య ఇవ్వడం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. 60 డివిజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానాలు చేసి డివిజన్ అభివృద్ధి కోసం భవిష్యత్తు పోరాటాలకు మహాసభ నాంది కావాలని ప్రజా పోరాటాల లో ప్రజలు భాగస్వామ్యం కావాలనిఆయనపిలుపునిచ్చారు . ఖమ్మం అసెంబ్లీ పరిధిలో స్థానిక సమస్యలపై పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ. జబ్బార్, ఎస్.నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, షేక్ మీరా సాహెబ్, పార్టీ మండల కార్యదర్శులు భుక్యా శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, షేక్.నాగులు మీరా, బత్తిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




# విద్య, వైద్యానికే అత్యధిక ప్రాధాన్యత

**- విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**

**- మణుగూరు జడ్పీకోఎడ్యుకేషన్ స్కూల్, ప్రభుత్వ ఐటీఐలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 23 :*

రాష్ట్రప్రభుత్వం విద్య, వైద్యానికే అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆహారాన్ని అందించేందుకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు జడ్పీకోఎడ్యుకేషన్ స్కూల్, ప్రభుత్వ ఐటీఐలలో రూ.50లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన రోడ్లు, ప్రహరీగోడలు, గ్రౌండ్, ఆర్వోఆర్ ప్లాంట్లు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ఎక్కడాలేని విధంగా విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు కొత్తమెనూ అమలుచేసిందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతశిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులపట్ల ఉపాధ్యాయులు, లెక్చరర్లు నిర్లక్ష్యం వహించవద్దని, అటువంటిదేమైనా తన దృష్టికి వస్తే తక్షణమే



చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఐటీఐలో నూతనంగా నిర్మిస్తున్న ఏటీసీ భవనాన్ని పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తిచేయాలని సూచించారు. మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో స్వర్ణజ్యోతి, ఎంపీవో వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్, హెచ్ఎం నాగశ్రీ, సీడీపీవో జయలక్ష్మి, ఐటీడీఏ డీఈ టి.మధుకర్, ఏఈ ఐవీఎన్ ప్రసాద్, మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, ఐఎన్‌టీయూసీ వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, ఐఎన్‌టీయూసీ రాష్ట్రనాయకులు వెలగపల్లి జాన్, సామా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని పీవీ.నరసింహారావు వర్ధంతి

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 23 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు మాజీ ప్రధాని పీవీ.నరసింహారావు వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పీవీనరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయసత్కారం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 23 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు సోమవారం మణుగూరు ఏరియా కాంట్రాక్టు కార్మికులు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు. ఇటీవల అసెంబ్లీలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సింగరేణి సంస్థలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో పాటు రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేయడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆత్మీయసత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్కే.నాసర్‌పాషా, మిడిదొడ్డ నాగేశ్వరరావు, ఆంగోత్ మంగీలాల్, నల్లా రమేష్, రవి, సంజీవరావు, వెంకటేశ్వర్లు, రాములు, కృష్ణ, శ్రీనివాస్, నాగయ్య, శివరామకృష్ణ, గురుమూర్తి, తులసీ, రమణ, లక్ష్మి, నలినీ, మౌనిక, సమ్మక్క, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారయత్నం.

**నిందితునిపై ఫోక్స్ కేసు నమోదు చేసిన పోలీసులు**

*పినపాక ప్రభాతవార్త డిసెంబర్ 23.*

మైనర్ బాలికపై అత్యాచార ప్రయత్నం జరిగిన ఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది.స్థానిక ఇ బయ్యారం ఎస్ఐ రాజకుమార్ తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పోతురాజుల సాంబశివరావు అనే వ్యక్తి ఇదే గ్రామానికి చెందిన ఒక మేనర్ బాలిక తన ఇంట్లో ఉండగా ఎవరూ లేని సమయం చూసి ఇంట్లోకి వెళ్లి బాలిక చెయ్యి పట్టుకుని శారీరకంగా బలవంతం చేయడానికి ప్రయత్నించాడు. భయంతో బాలిక అతని చేయి వదిలించుకుని బిగ్గరగా అరవడంతో ఆ వ్యక్తి ఇంటి నుండి పారిపోయినాడు. జరిగిన విషయాన్ని తన తల్లికి తెలుపింది. బాధిత మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు సాంబశివరావు పై పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు.

## అభివృద్ధే ప్రధాన ధ్యేయం

**- ఇచ్చిన అన్నిహామీలు నెరవేరుస్తాం**

**- మణుగూరు మండలంలో రూ.80లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 23 :*



అభివృద్ధే రాష్ట్రప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, కాంగ్రెస్‌ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన అన్నిహామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలం కూనవరం గ్రామపంచాయతీలో రూ.80లక్షలతో నిర్మించిన సైడ్ డ్రైన్లు, సీసీరోడ్లు, గ్రావెల్ రోడ్లను ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని, అయినప్పటికీ కాంగ్రెస్‌ప్రభుత్వం ఏమాత్రం వెనక్కు తగ్గకుండా ఇచ్చినమాట ప్రకారం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేస్తుందన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని ఆశీర్వదించాలన్నారు. పినపాక నియోజకవర్గంలో ఎన్నికల ముందు ఇచ్చిన అన్నిహామీలను నెరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో స్వర్ణజ్యోతి, సీడీపీవో జయలక్ష్మి, పీఆర్ఏఈ రామారావు, ఎంపీవో వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**కేసు నమోదు చేసిన పోలీసులు.**

*పినపాక ప్రభాత వార్త డిసెంబర్ 23.*

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది.ఎస్ఐ రాజకుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఏడుళ్ల బయ్యారం గ్రామపంచాయతీలోని గాండ్ల బయ్యారం గ్రామానికి చెందిన యాదగిరి సాగర్ (38) గత కొంతకాలంగా మద్యానికి బానిసైడు. గత రెండు రోజుల క్రితం భార్య,పిల్లలతో కలిసి వాళ్ళ అమ్మ ఇంటికి వెళ్ళగా, శనివారం రాత్రి మద్యం మత్తులో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరేసుకుని చనిపోయాడని ఎస్ ఐ తెలిపారు.మరుసటి రోజు మృతుని తల్లి చూసి బంధువులకు తెలియజేశారు. మృతుని భార్య మంగతాయారు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ రాజకుమార్ తెలిపారు.

## హ్యాపీ క్రిస్మస్

**- లోకరక్షకుని దీవెనలు అందరిపై ఉండాలి**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 23 :*



శాంతి సమానత్వం ఒకరి పట్ల ఒకరు ప్రేమగా ఉండాలని, లోకరక్షకుని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. క్రిస్మస్ ప్రత్యేకత క్రీస్తు గొప్పతనం వివరిస్తూ శాంతి, సమానత్వంతో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తుందన్నారు. తొలుత ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కట్‌చేసి అందరికి అందజేశారు. ఈ సందర్భంగా ఈ వేడుకకు హాజరైన క్రైస్తవులు, ఫాస్టర్లు యేసు ప్రభువుకు సంబంధించిన భక్తి కీర్తనలు ఆలపించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పాస్టర్లు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో పండ్లు, రొట్టెలు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 23 :*

సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం మణుగూరుఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇజ్రాయిల్, బంగారి పవన్‌కుమార్, శ్రీనివాస్, నరేష్, డాక్టర్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## ఎమ్మెల్యే కోరం కనకయ్య

*టేకులపల్లి, ప్రభాతవార్త:*

అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇల్లందు ఎమ్మెల్యే గోరం కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ ఇంటి భూమి పూజను సోమవారం చేశారు. ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ..... గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను తప్పక అమలు చేస్తుందని అన్నారు. సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తారని , పక్కా ప్రణాళికతో ఇల్లు నిర్మించుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి పథకాలను తప్పకమోలు చేస్తుందని తెలిపారు. ఎవరి మాటలు నమ్మవద్దని



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎన్నిక పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగ భవాని, ఎంపీడీవో రవీంద్రరావు, ఎంపీ ఓ గణేష్ గాంధీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ తాటిపాముల సురేష్, ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు భూక్యా దేవనాయక్, యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ వెంకటేష్,



విద్యుత్ శాఖ ఏఈ లు దేవా, భుజ్జి కన్నయ, నాయకులు శివాజీ, బానోత్ హరి, బోసు, హరీశ్, భూక్యా తులసీ రాం, పుణ్యా, వెంకటేష్, ఐ వై సి మండల ప్రెసిడెంట్ మూడు పవన్, మండల నాయకులు ఈది గణేష్, పోశాలు, రెడ్యా నాయక్, బండ్ల రజినీ, ఇస్లావత్ గణేష్, సంజయ్, బండ్ల శ్రీను, శంకర్, రవి, సర్దార్, సుదీప్, గణేష్, వెంకట్, రమేష్, హనుమంతు, భాస్కర్, రాందాస్, కాలే ప్రసాద్, సుధాకర్, బొడ్డు అశోక్, ఉదయ్, బద్రు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పోడు భూముల్లో కరెంట్ కనెక్షన్లు మంజూరు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్



*టేకులపల్లి, ప్రభాతవార్త:*

పోడు భూముల్లో కరెంట్ కనెక్షన్లు మంజూరు చేయాలని, బోర్లు వేసుకొనేందుకు అనుమతులు ఇవ్వాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ, బేతంపూడి పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు ఐటిడిఏ అధికారులను కోరారు. సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయానికి మండలంలోని తుమ్మలచెలక రైతులతో కలిసి వెళ్లి వారు అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. కరెంట్ సరఫరా లేక వ్యవసాయ పనులకు ఇబ్బందులు జరుగుతున్నాయని ,పలుమార్లు వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మెర వరప్రసాద్ , మండల నాయకులు భూక్య రాజా నాయక్, పూల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# 100పడకల వైద్యశాలకు స్థల పరిశీలన

## -బైపాస్‌రోడ్డులోని సింగరేణి స్థల పరిశీలన

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెందులో 100పడకల వైద్యశాల నిర్మాణానికై జిల్లా కలెక్టర్ జితిశ్ వి పాటిల్ సోమవారం స్థలాన్ని పరిశీలించారు. పట్టణంలోని బైపాస్‌రోడ్డు 609సర్వేలోని సింగరేణి స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థల పరిశీలనలో ఇల్లెందు నియోజవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య సైతం పాల్గొన్నారు. వైద్యశాల నిర్మాణానికి స్థలం అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. ఐతే ఈ స్థలం సింగరేణి ఆధీనంలో ఉన్నదని తెలుసుకుని వెంటనే సింగరేణి జీఎం వీసం కృష్ణయ్యతో మాట్లాడారు. వైద్యశాల నిర్మాణానికి స్థలం పరిశీలించామని పేర్కొనగా అది సింగరేణి ఆధీనంలోనే ఉందని మరో నాలుగు సంవత్సరాల లీజు ఉందని జీఎం స్పష్టం చేశారు. అంతే కాకుండా నూతనంగా ప్రారంభించనున్న గనికి



సంబందించి త్వరలో పనులను ప్రారంభించనున్నామని పనులన్నీ అక్కడి నుంచే ప్రారంభమవుతాయని తెలిపారు. ఇదిలా ఉంటే కలెక్టర్ మాట్లాడుతూ వైద్యశాల నిర్మాణానికి నిధులు, అనుమతులు అన్ని సిద్దంగా ఉన్నాయని స్థలం కేటాయిస్తే వెంటనే పనులను ప్రారంభించడమే ఆలస్యమన్నారు. సింగరేణి ఆధీనంలో ఉన్న స్థలం కేటాయించాలని అందుకు ఎటువంటి వెసులుబాటు ఉన్నా వెంటనే నిర్ణయం తీసుకోవాలని అన్నారు. అవసరమైతే సింగరేణి సీఎండీతో మాట్లాడేందుకు సిద్దమన్నారు. ప్రస్తుతం బైపాస్ రోడ్డులో ఉన్న స్థలంలో



ఉన్నటువంటి స్థలంలో ఎటువంటి గనులు లేనందున అందుకు సంబందించి ఉన్నతాధికారులతో వెంటనే చర్చించి స్థలకేటాయింపుకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను, జిల్లా వైద్యాధికారి రవిబాబు, ఎంపీడీవో ధన్‌సింగ్, సిఐ బత్తుల సత్యనారాయణ, వైద్యులు హర్షవర్ధన్, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, కౌన్సిలర్లు నవీన్, ఆజామ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు)

*టేకులపల్లి, ప్రభాతవార్త:*





తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్ యూనియస్ (ఐ ఎఫ్ టి యు) టేకులపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులుగా మూడు బిచ్చు . ఈసం మహేష్ ఎన్నుకున్నట్లు ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి .ప్రసాద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నూతనంగా ఏర్పడిన కమిటీ కృషి చేయాలని కనీస వేతనాలు అమలు కై అమలుకై మల్టీ పర్పస్ విధానం రద్దుకై కార్మికుల పర్మనెంట్ పై చిత్తశుద్ధితో ఉద్యమించాలని ఆయన కోరారు. మండలంలో బలమైన గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కోసం కృషి చేయాలని కోరారు అధ్యక్ష కార్యదర్శులతో పాటు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కార్మిక పక్షాన ఉద్యమించి సంఘ అభివృద్ధి కోసం పాటు పాడాలని కోరారు.

# ఘనంగా సింగరేణి ఆవిర్భావ వేడుకలు

## -వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

సింగరేణి ఇల్లెందు ఏరియాలో ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆవిర్భావ వేడుకల్లో బాగంగా జీఎం కార్యాలయంలో పతాకావిష్కరణ కార్యక్రమాన్ని జీఎం వీసం కృష్ణయ్య చేశారు. అనంతరం కార్యాలయం ఆవరణంలో ఉన్న విలియంకింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మొదటి గని పూసపల్లిలోని సింగరేణి పైలాన్ వద్ద పతాకావిష్కరణ చేసి గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సాయంత్రం సింగరేణి పాఠశాల క్రీడామైదానంలో సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో బాగంగా ఏరియా జీఎం వీసం కృష్ణయ్య, ఎమ్మెల్యే కోరం కనకయ్య, సేవా అధ్యక్షురాలు రమ, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ముందుగా



మైదానంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను జీఎం, ఎమ్మెల్యే ప్రారంభించారు. జీఎం మాట్లాడు తూ ఇల్లెందులో ప్రారంభమయ్యే ఉపరితలగనితో ఇల్లెందు భవిష్యత్తుకు డోకా ఉండదన్నారు. ఏరియాలో సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమిం చేందుకు అధికారులు, ఉద్యోగులు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. సంస్థ ఉత్పత్తి, ఉత్పాద కతలతో పాటు కార్మికుల రక్షణకు యాజమాన్యం పెద్దపీఠ వేస్తుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఇల్లెందు భవిష్యత్తుకై సంస్త నూతన గనులను ప్రారంభిం చాలని తెలిపారు. సింగరేణి అభ్యున్నతికి ఇల్లెందు పురోభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి



చేయూతనందిస్తుందని పేర్కొన్నారు. ఇల్లెందులో నూతన గనులను ప్రారంభించి ఉపాధి అవకాశాలను పెంచాలని తెలిపారు. వేడుకల్లో బాగంగా ఉత్తమ కార్మికులను, అధికారులను సన్మానించారు. ఆవిర్భావ వేడుకల్లో బాగంగా నిర్వహించిన వివిధ క్రీడాపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో ఎస్వోటూజీఎం బొల్లం వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అధ్యక్షుడు శివప్రసాద్, పీవోలు కృష్ణమోహన్‌రావు, గోవిందరావు, డీజీఎం పర్సనల్ జీవి. మోహన్‌రావు, కె. సారయ్య, జె. వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## నూతన సబ్ స్టేషన్ స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే

*టేకులపల్లి, ప్రభాతవార్త*



ముత్యాలంపాడు క్రాస్ రోడ్ సమీపంలో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు స్థలాన్ని సోమవారం ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు కోరం కనకయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి తాహసిల్దార్ నాగ భవాని గారు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్ గారు, మండల అధ్యక్షులు దేవా నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, పోషాలు, బానోత్ రవి, సర్దార్, కాలే ప్రసాద్, రాందాస్, నాగేశ్వరరావు, శివ లాల్, ముచా సుధాకర్ సుదీప్, హనుమంతు, మూడు గణేష్, శివాజీ, కోటి, వెంకట్, రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం: ఎమ్మెల్యే జారె



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*
అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ళ నమూనా ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే జారె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ళ కోసం 57,629 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వారిలో 30వేల మంది అర్హులు ఉన్నారని వారందరికి దశల వారీగా ఇళ్ళు ఇస్తామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతీ పేదవానికి ఇళ్ళు ఇస్తామనిఇ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, గృహ నిర్మాణ శాఖ డిఇఇ సుబ్రహ్మణ్యం, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్‌న్యూస్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు






*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట గుడ్‌న్యూస్ స్కూల్‌లో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులచే పలు కళా ప్రదర్శనలు నిర్వహించారు. చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. క్రిస్మస్ కేక్‌ను కట్



చేశారు. ఈ కార్యక్రమంలో గుడ్‌న్యూస్ ఫాదర్స్, సిస్టర్స్, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే జారె సుడిగాలి పర్యటన





*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*
స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని అనంతారం, రామన్నగూడెం, అశ్వారావుపేట గ్రామాల్లో పర్యటించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్దిదారులకు మంజూరైన చెక్కులను ఆయన చేతులు మీదుగా పలువురికి అందజేశారు. ఈ క్రమంలో వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకున్నారు. గ్రామస్థులతో మాట్లాడి ప్రబుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ క్రమంలో మండల కేంద్రంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన శీమకుర్తి రామలింగం కుటుంబ సభ్యులను జారె పరామర్శించి రామలింగం చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఊట్లపలి గ్రామంలో పాత్రికేయుడు కొర్రి వెంకటేశ్వరావు తండ్రి అకస్మాత్తుగా మరణించగా అతన్ని ఎమ్మెల్యే జారె పరామర్శించి ప్రగాఢన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్దొన్నారు.

## గౌడ సంఘ మండల అధ్యక్షునిగా పానుగంటి లక్ష్మణ్ గౌడ్

*దమ్మపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*



గౌడ సంక్షేమ సంఘం దమ్మపేట మండల అధ్యక్షునిగా మాజీ ఎంపిపి, మాజీ సర్పంచ్ కుమారుడు పానుగంటి లక్ష్మణ్‌గౌడ్ ఎన్నికయ్యారు. సోమవారం పట్టణ సమీప దారా తాతారావు పామాయిల్ తోటలో జరిగిన గౌడ సంక్షేమ సంఘ సమావేశంలో సంఘ పెద్దలు, సభ్యుల ఆధ్వర్యంలో లక్ష్మణ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌గౌడ్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం ఏర్పడి 20ఏళ్ళు పూర్తయిందని కాగా సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు జరుపుకోవడం జరిగిందన్నారు. సంఘం ఆధ్వర్యంలో శవపేటిక, సిమెంట్ బల్లలు, పిల్లలకు బుక్స్ పంపిణీ, కుట్టుమిషన్‌లు నేరి ్పంచడం, సంఘ సభ్యుల కుమార్తె వివాహానికి రూ.20వేలు, సభ్యుని కుటుంబంలో ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలకు రూ.10వేలు, ప్రమాదానికి గురైతే ఆర్థిక సహాయం ఇలా మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

## గ్రాండ్ క్రిస్‌మస్ వేడుకలను ప్రారంభించిన ఎమ్మెల్యే



*అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల గిరిజన భవన్‌లో అశ్వారావుపేట మండల పాస్టర్స్ ఫెలోషిప్స్ సేవకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే జారె క్రైస్తవ సోదరులకు క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపించిన మార్గంలో ప్రతీ ఒక్కరూ నడవాలని ప్రేమ, దయ, కరుణ, శాంతిని ప్రతీ ఒక్కరూ అందిపుచ్చుకోవాలని, ఏసుక్రీస్తు సూచించిన సన్మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపిడిఓ రవీంద్ర , సిఐ కరుణాకర్, ఎస్ఐ యయాతి రాజు, పాస్టర్స్ అసోసియేషన్ కార్యవర్గం, సువార్తీకులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో పేకాట రాయుళ్ళ అరెస్ట్



*దమ్మపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*
దమ్మపేట మండలంలో అక్రమంగా పేకాట ఆడుతున్న జూదరులను పోలీస్‌లు సోమవారం అరెస్టు చేశారు. మండలంలోని బూరుగుగుంపు గ్రామ శివారు పామాయిల్ తోటలో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మరకు ఎస్ఐ బి సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో పేకాట స్థావరంపై దాడులు జరిపారు. ఈ నేపథ్యంలో ఆరుగురు పేకాట రాయుళ్ళను అదుపులోకి తీసుకోగా వారి వద్ద ఆరు సెల్‌ఫోన్‌లు, రూ.72వేల నగదు, ఎనిమిది వాహనాలను స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు.

## రామానాయుడుకి నివాళులర్పించిన నాయకులు

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*



సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బుడితి చిరంజీవి తండ్రి రామానాయుడు ఇటీవల మరణించగా సోమవారం దశదిన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర సభ్యులు అన్నవరపు కనకయ్య పాల్గొని రామానాయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, రేపాకుల శ్రీనివాస్, మడిపల్లి వెంకటేశ్వరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, మిత్రులు పసుపులేటి ఆదినారాయణ, ఆల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## సెమీ క్రిస్‌మస్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*
మండల కేంద్రం దమ్మపేటలో గల సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం సెమీ క్రిస్‌మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ క్రమంలో కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్‌మస్ శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ మేరీస్ స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి



*దమ్మపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*
రైతు వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్‌కెఎం కిసాన్ మోర్చ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రం దమ్మపేటలో సోమవారం మూడు వామపక్షాల అనుబంధ రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేసి కేంద్రం ప్రవేశపెట్టిన నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రాలను దగ్ధం చేశారు. ఈక్రమంలో రైతు సంఘ నాయకులు మాట్లాడుతూ అన్ని రైతు సంఘాలతో కేంద్రం చర్చలు జరపాలని, నేషనల్ కో ఆపరేటివ్ పాలసీ ఉప సంహరించుకోవాలని, అరెస్టుచేసిన రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డ లక్ష్మినారాయణ, సంకుపాక ధర్మ, పండూరి వీరబాబు, మోరంపూడి శ్రీనివాసరావు, పిట్టల అర్జున్, మోరంపూడి కేశవరావు, యండ్రాతి అప్పారావు, నాగరాజు, కాంతారావు, శ్రీనివాసరావు, బత్తుల సాయి, జాన్‌భీ, కీష్ణవేణి పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె నోటీస్

*దమ్మపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*



ఈనెల 27,28 తేదీల్లో రెండు రోజుల పాటు టోకెన్ సమ్మెకు వెళ్తున్నామని స్థానిక ఎంపిడిఓకు గ్రామ పంచాయతీ జెఎసి ఆధ్వర్యంలో సోమవారం సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లాఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యలపై దశలవారీగా సంబంధిత అధికారులకు, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువెళ్ళినా పరిష్కారం కాలేదని అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, జీవోనెంబర్ 51ని సవరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరీల వారీగా వేతనాలు పెంచాలని కోరారు. ఈ డిమాండ్‌లపై రెండు రోజుల టోకెన్ సమ్మెకు వెళ్తున్నామని అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే జనవరి 24తర్వాత ఏ రోజు నుండైనా నిరవధిక సమ్మెకు సిద్ధమౌతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంకుపాక ధర్మ, మోరంపూడి శ్రీనివాసరావు, బసవయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సైడ్ కాలువలను నిర్మాణానికి ఎమ్మెల్యే సానుకూలం

**కారేపల్లి, డిసెంబర్ 23.: ప్రభాతవార్త**

కారేపల్లి గ్రామపంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రహదారుల ప్రక్కన సైడ్ కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా చూడాలని వైరా శాసనసభ్యులను కోరగా సానుకూలంగా స్పందించినట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడితిరుపతిరావు అన్నారు. సింగరేణి మండలం లోని అనేక గ్రామాలకు భారీ ఎత్తున అభివృద్ధిని ఎదురు మంజూరు చేయడం పట్ల వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయకులు సింగరేణి మండల నాయకులు ఇమ్మడి తిరుపతిరావు సోమవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ మండలానికి 53



సీసీ రోడ్లు మంజూరు చేయడం నియోజకవర్గం లోని అతిపెద్ద విషయం అన్నారు. మండల కేంద్రంలో సిసి రోడ్ల ఆవశ్యకత అధికంగా ఉందని, అధికంగా నిధులు కేటాయించి సమస్యను పరిష్కరించాలని పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన విషయాన్ని గుర్తు చేసినట్లు పేర్కొన్నారు. పనుల సైతం త్వరితగతన జరిగేలా చూడాలని ఎమ్మెల్యేను కోరినట్టు తెలిపారు. కాగా గ్రామంలో సైడ్ కాలువల ఆవశ్యకత ఉందని, సైడ్ కాలవలు లేకపోవడంతో మరుగునీరు రోడ్లపై ప్రవహించి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వర్షాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రతరమై జ్వరాలకు కారణమయ్యే అవకాశాలు ఉంటున్నాయని, ఈ విషయంపై శ్రద్ధ కనబరిచి సింగరేణి గ్రామం మొత్తం సైడ్ కాల్వల నిర్మాణం చేపట్టాలని కోరినట్టు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సైడ్ కాలవల సమస్యతోపాటు, గ్రామంలో ఉన్న ఇతర సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తొగర శ్రీను, అదేర్ల రామారావు, అజ్మీరా హేమ్ల నాయక్, అజ్మీరా సురేష్ పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## కళావేదికకు స్థలం కేటాయించాలి



**వైరా, డిసెంబర్23,ప్రభాతవార్త:**

వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ వారి క్యాంపు కార్యాలయంలో కలిసి నియోజకవర్గ కేంద్రంగా వైరా పట్టణం మున్సిపాలిటీగా ఖమ్మం జిల్లాలోనే కళాకారులకు పేరుగాంచి ఉందని, కళాకారులను ప్రోత్సహించే విధంగా కళావేదిక నిర్మించాలని దానికి తగిన స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ స్థానిక కళాకారులు వినతిపత్రం అందజేశారు. వైరా పట్టణం గతంలో రాష్ట్రస్థాయిలో నాటిక పోటీలు నిర్వహించిన చరిత్ర ఉన్న ప్రాంతం గుర్తింపు పొందిందని ఎందరో కళాకారులు స్వాతంత్ర్య పోరాటంలో సైతం ఎందరో మన వైరా కళాకారులు తమ కళారూపాలతో పోరాట స్ఫూర్తిని కలిగి ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్థానిక శాసనసభ్యులు తమరు వైరాలో నిరంతర కళాప్రదర్శనలు నిర్వహించి వైరా ప్రాంత ప్రజలకు కళారూపాలను వీక్షించే సదవకాశాన్ని, కళాకారులను ప్రోత్సహించే విధంగా కళావేదికను నిర్మించుటకు స్థలం, భవనం మంజూరు చేయించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో కట్టా కృష్ణార్జున్‌రావు ఆధ్వర్యంలో స్థానిక కళాకారులు అయిన దాసరాజు కుటుంబరావు, చల్లా కృష్ణారావు, సిహెచ్.వెంకటేశ్వరరావు, షేక్ పాషా, పూర్ణకంటి రామారావు, తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి, వూరుకొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి...

**కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**

బంజారాల ఆరాధ్యదైవం సత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించేలా కృషి చేయాలని భారతీయ జనతాపార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ కు టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ భట్టు నాగేశ్వరరావు [illegible] కోరారు. న్యూఢిల్లీలో వారి నివాసంలో డీకే అరుణను కలిసి పూలే బొకేతో



సన్మానించి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. బంజారా భీష్మ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి అమర్‌సింగ్ తిలావత్ సేవలను గుర్తించి జాతీయ నాయకులతో రాష్ట్ర నాయకులతో చర్చించి రాష్ట్ర గవర్నర్‌గా కానీ రాజ్యసభ సభ్యులుగా గాని నియమించేటట్లు చూడాలన్నారు. దీంతో డీకే అరుణ సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో భట్టు నాగేశ్వరరావు డీకే అరుణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి అమర్‌సింగ్ తిలావత్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ కోశాధికారి, ప్రజాకవి, ఉద్యమ నాయకులు భట్టు వెంకన్న, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన నాయకులు పాల్గొన్నారు.

## పొన్నెకల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఖమ్మం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ధాన్యం కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులకు, రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలన్నారు. రైతులు సైతం కనీస నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. అనంతరం కామేపల్లి తహాశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతి సోమవారం స్దానిక తహాశీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీఎం శ్రీలత, తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, ఏవో బి.తారాదేవి, ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డి, డిప్యూటీ తహాశీల్దార్ రఫీ, ఆర్ఐ సక్రునాయక్, ఏఈవో జి.ఉష, రైతులు, రెవిన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**కామేపల్లి,డిసెంబర్ 21 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డిలు కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కారేపల్లి ఆర్‌సిఎం చర్చి ఫాదర్ వినయ్ వేడుకల విశిష్టతను వివరించి సందేశాన్ని ఇచ్చారు. ఘనంగా నిర్వహించిన ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో మండల పరిషత్ పర్యవేక్షకులు టి.నరేందర్, సీనియర్ అసిస్టెంట్ మైలవరపు సాంబశివరావు, అధికారులు, ఉద్యోగులు, పంచాయితీ కార్యదర్శులు, ఈ పంచాయితీ ఆపరేటర్లు శీలపాక వీరభద్రం, నీరుడు నరేష్, షేక్ షాహినా, ఈజీఎస్, మండల పరిషత్ సిబ్బంది, స్దానికులు తదితరులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు జననం లోకానికి వెలుగు



**వైరా, డిసెంబర్23,ప్రభాతవార్త:**

యేసుక్రీస్తు జననం లోకానికి వెలుగు అని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. సోమవారం వైరాలోని చర్చి రోడ్డులో నేత్ర ఐకేర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ మార్గంలో అందరూ పయనించాలని ఆ బాలయేసు అందరి హృదయాల్లో పుట్టాలని అన్నారు. గత 16 సంవత్సరాలుగా సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కాంగ్రేస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, సిపిఎం పార్టీ నాయకులు బొంతు రాంబాబు, సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు కంకణాల అర్జున్‌రావు, వనమా విశ్వేశ్వరరావు, దార్న రాజశేఖర్, తమ్మి అశోక్, మిట్టపల్లి కిరణ్, బోళ్ళ గంగారావు, ఫణితి శ్రీను, పమ్మి తిరుమలరావు, తేజావత్ బాలమ్మ, మూకర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేష్ ఉషారాణి ధాతృత్వం అభినందనీయం



**వైరా, డిసెంబర్23,ప్రభాతవార్త:**

రేచర్ల ఉషారాణి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రేచర్ల వెంకటేష్ మున్సిపాలిటీ పరిధిలోని ఫిషరీస్ కాలనీ ప్రాధమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు భోజనం అందించి పాఠశాలకు నాలుగు కుర్చీలను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ విద్యార్థులకు భోజనం వడ్డించిన అనంతరం మాట్లాడుతూ రేచర్ల వెంకటేష్ పాఠశాల విద్యార్థులందరికి భోజనం అందించి పాఠశాలకు భౌతిక వసతులు కల్పించడం నిజంగా అభినందనీయమని కొనియాడారు. వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ పాఠశాలకు భౌతిక వసతులు సమకూర్చి, పిల్లలుక మంచి పౌష్టికాహారం అందించడం అనేది నిజంగా వారి ధాతృత్వానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెలిశెట్టి నర్సింహారావు, జి.మాధవరెడ్డి, సత్యనారాయణ, యలమదినద వెంకటేశ్వర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఆది రజిని, మాదినేని అప్పారావు, మల్లేశ్వరి పాల్గొన్నారు.

## బతుకమ్మలతో ఎస్ఎస్ఏ ఉద్యోగులు నిరసన

**కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**

సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న బోధన బోధ నేతర ఉద్యోగులు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బతుకమ్మలతో నిరసన వ్యక్తం చేశారు. న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం దాదాపు 13రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వహిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయపరమైనసమస్యలపరిష్కరించాలనిడిమాండ్ చేశారు.

# కిష్టారం ఓసి లో సింగరేణి వేడుకలు





**సత్తుపల్లి డిసెంబర్ 23 ప్రభాతవా ర్త**

సత్తుపల్లి మండలం కిష్టారం ఓపెన్ కాస్ట్ గన్ లో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రాజెక్ట్ అధికారి ఎం వి నరసింహారావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి గా అధికారులు కార్మికులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి నరసింహారావు మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి ద్వారా రాష్ట్ర, దేశ, ఇంధన అవసరాలను దశాబ్ద కాలంగా తీర్చడంలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తూ రాష్ట్రానికి తలమానికంగా నిలిచిందని ఆయన అన్నారు. ఉద్యోగులందరూ సంస్థ నిర్దేశించిన టార్గెటలక్ష్యాలను సాధించడంతో రక్షణతో కూడిన బొగ్గును ఉత్పత్తి సాధించాలని పిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఇంజనీర్ రమణ రావు ప్రాజెక్టు మేనేజర్ బుడగం రామకృష్ణ రక్షణ అధికారి గోపి కిషోర్ ఏఐటీయూసీ నాయకులు కిషోర్ ఐఎన్టీయూస నాయకులు బాలాజీ సంక్షేమ అధికారి సందీప్ కుమార్ అధికారులు కార్మికులు పలువురు హాజరైన వారిలో ఉన్నారు. ఓసి లో సెమీ క్రిస్మస్ వేడుకలు మండల పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్ట్ గన్ లో లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా ముందస్తుగా ప్రాజెక్టు అధికారి ఎంవి నరసింహారావు ఆధ్వర్యంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ సోదరి సోదరీమణులు అందరికీ కూడా ప్రాజెక్ట్ అధికారి ఎంవి నరసింహారావు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. సత్తుపల్లి సెయింట్ జేమ్స్ చర్చ్ పాస్టర్ జార్జి క్లైమెంటు యేసుక్రీస్తు యొక్క జన్మ వృత్తాంతాన్ని, శాంతి సందేశాన్ని ఉద్యోగులకు కార్మికులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఇంజనీర్ రమణ రావు మేనేజర్ బుడగం రామకృష్ణ రక్షణ అధికారి దాన కిషోర్ ఏఐటీసీ నాయకులు కిషోర్ ఐఎన్టీయూసీ నాయకులు బాలాజీ ఉద్యోగులు కార్మికులు హాజరైనవారిలో ఉన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## కందుకూరు పాఠశాలలో ప్రతిభ పాటవ పరీక్ష



**వేంసూర్,డిసెంబర్ 23 ప్రభాతవార్త.**

వేంసూర్ మండలం లోని కందుకూరు గ్రామంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం రోజు అల్లు రాఘవరెడ్డి స్మారక ప్రతిభ పాటవ పరీక్ష నిర్వహించారు.సత్తుపల్లి,వేంసూరు రెండు మండలాల స్థాయి పరీక్ష జరగగా ప్రథమ స్థానం 5000 సిహెచ్ భాష్యశ్రీ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేంసూరు. ద్వితీయ స్థానం 4000 బి.సహస్ర జడ్పీహెచ్ఎస్ మర్లపాడు.తృతీయ స్థానం 3000 సుశాంత్ బీసీ వెల్ఫేర్ పాఠశాల కుంచపర్తి సాధించారు.మరియు 7 ప్రోత్సాహక బహుమతులు ఒక్కొక్కరికి 1500 అందించారు.మరియు పాఠశాల లో సుమారుగా 2 లక్షల రూపాయల విలువైన వంట షెడ్ నిర్మాణం చేపట్టారు.వితరణ చేసినవారు మందపాటి సత్యనారాయణ రెడ్డి మాజీ ఎఫ్ ఆర్ ఓ,ఎన్ఆర్ఐ వారి సోదరీమణులు సత్యవతి,జయశ్రీ గారి చేతుల మీదుగా ప్రారంభించారు.ప్రధానోపాధ్యాయులు బొంతు.శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిటీ భాధ్యులు రాయల వీరస్వామి,సిహెచ్ సుధాకర్ రెడ్డి,అల్లు అనిత, రామకృష్ణారెడ్డి,బండి వెంకటేశ్వరరావు,ప్రభాకర్ రెడ్డి వేంసూరు,సత్తుపల్లి మండల ప్రధానోపాధ్యాయులు లాల్ మొహమ్మద్, శీలం శ్రీనివాసరావు,నాగేశ్వరరావు యాకూబ్ ,దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పివి వర్ధంతి వేడుక లు



**సత్తుపల్లి డిసెంబర్ 23 ప్రభాతవా ర్త**

భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ పి వి నరసింహారావు వర్ధంతి వేడుకలు సత్తుపల్లిలోని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో సోమవారం జరిగాయి. పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న పీవీ నరసింహారావు విగ్రహానికి ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. భారతదేశ ప్రధానిగా ఆయన ఎన్నో ఆర్థిక సంస్కరణలో చేశారని వివిధ భాషల లో ఆయన నిష్ణాతుడని ఆయన దేశానికి చేసిన సేవలు గురించి డాక్టర్ మట్ట దయానందు వివరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య సొసైటీ ఉపాధ్యక్షుడు గాదే చెన్నారావు పింగళి సామేలు అలవాల కరుణాకర్ ఎండి కమల్ పాషా కౌన్సిలర్ దూదిపాల రాంబాబు దొడ్డ గోపాలరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణి



**కల్లూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

కల్లూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో రానున్న పవిత్ర క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని విద్యానగర్ రోడ్‌లో నాయకులు పాపబత్తిని నగేష్, ఉబ్బన దేవదాస్ ఆధ్వర్యంలో సుమారు 230 మంది కుటుంబ మహిళలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, ఏనుగు సత్యంబాబు, వాడపల్లి రమేష్, ఉబ్బన ప్రభాకర్, వేము ఆదాం, అరవాలా కాంతారావు, కుక్కా మహేష్, ఉబ్బన యేసుపాదం, వాడపల్లి లాలు, కోట సీమాడయ్య, అంబేద్కర్‌కాలనీ, కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన తమ్మినేని



**తల్లాడ, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

తల్లాడ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సీపీఎం పార్టీ నాయకులు పసుమర్తి పుల్లారావు కుమారుడు వరుణ్‌కు సాయి కస్తూరి హారికతో ఇటీవల వివాహం జరిగింది. ఈ సందర్భంగా ఆ రోజు వివాహానికి హాజరు కాలేకపోయిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆదివారం రాత్రి ఆ నూతన దంపతులను ఆశీర్వదించారు. ఖమ్మంలోని పుల్లారావు స్వగృహంలో నూతన దంపతులకు తమ్మినేని అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా నాయకులు తాతా భాస్కర్‌రావు, పసుమర్తి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## బాల భారతిలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



**తల్లాడ, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

స్థానిక బాల భారతి విద్యాలయంలో సోమవారం గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 137వ జయంతిని పురస్కరించుకుని రామానుజన్ నెంబర్ 1729 ఆకారంలో విద్యార్థులు ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా కెఎస్ఎం విద్యా సంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ మాట్లాడుతూ రామానుజన్ నెంబర్ ప్రాధాన్యత, గణితంలో ఆయన కనిపెట్టిన ఆవిష్కరణల గురించి వివరించారు. పిల్ల గణిత నమూనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తాళ్ళూరి రామారావు, ఏఓ యాచమనేని శశాంక్, గణిత ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతీకారం కాదు.. ప్రేమ తత్వం కావాలి
## విశ్వశాంతి లో సెమీ క్రిస్మస్ వేడుకలు



**సత్తుపల్లి డిసెంబర్ 23 ప్రభావత వా ర్త**

సత్తుపల్లి విశ్వశాంతి పాఠశాలలో ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూకక్ష సాధింపు చర్యలు , ప్రతీకారం తీర్చుకోవడం వదిలి ప్రేమతత్వం పెంచుకోవాలి " అని ప్రబోధించిన జీసస్ సందేశం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం, అన్నారు. ప్రపంచంలో ఆదర్శవంతమైన మహానుభావులలో జీసస్ క్రీస్తు ఒకరు అని కొనియాడారు. ఆయన సందేశంలో ప్రేమతత్వం, క్షమాగుణం అతి ముఖ్యమైనవి అని పేర్కొన్నా రూ. మానవత్వపు విలువలు పెరగాలంటే ప్రేమ, క్షమ కలిగి ఉండాలనే జీసస్ సందేశాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. క్రిస్మస్ తాత వేషధారణ చేసిన చిన్నారులు చాక్లెట్లు పంచారు. ప్రభు గొప్పతనాన్ని తెలిపే నృత్యాలు , పాటలు, క్రిస్మస్ తాత వేషధారణలు ఆకర్షణగా నిలిచాయి.



# శిధిలావస్థకు చేరిన నూతన ఎక్సైజ్‌శాఖ భవనం

-భవన నిర్మాణ కాంట్రాక్టర్ పై చర్యలు చేపట్టండి

-మండల సిపిఎం కార్యదర్శి రామిరెడ్డి







*నేలకొండపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి నందు ఎక్సైజ్‌శాఖ నూతన భవనంను నిర్మించిన కాంట్రాక్టర్ పై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి డిమాండ్ చేసారు. సోమవారం నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి స్థానిక 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ గత కొన్నేళ్ళుగా ఎక్సైజ్‌శాఖకు నూతన భవనం లేకపోవడంతో అద్దె భవనాలలో ఉంటూ అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ఈ క్రమంలో వివిద రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఎక్సైజ్‌శాఖ అధికారుల ఒత్తిడి మేరకు ప్రభుత్వం నిధులు కేటాయించిందని ఆయన చెప్పారు.

ప్రభుత్వం టెండర్ ద్వారా భవనం నిర్మాణాన్ని చేసిన కాంట్రాక్టర్ ఆభవనాన్ని ఎక్సైజ్‌శాఖకు అప్పగించకుండా కాలయాపన చేస్తుస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఏళ్ళు గడుస్తున్నా నేటికి సంభందిత ఎక్సైజ్‌శాఖకు నూతన భవనాన్ని అప్పగించలేదని ఆయన చెప్పారు. భవనం నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించక పోవడంతో భవనం బేస్మెంట్ నెర్రలు బారి శిధిలావస్థకు చేరిందని ఆయన చెప్పారు. ఈ కారణంగానే ఎక్సైజ్ అధికారులు నూతన భవనాన్ని తీసుకునేందుకు అంగీకరించటం లేదని ఆయన చెప్పారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, సంభందిత అధికారులు, ప్రభుత్వ అసమర్ధత కారణంగా లక్షల రూపాయలు వెచ్చించి భవనం నిర్మించినా ఫలితం లేకుండా పోయిందని ఆయన చెప్పారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నూతన ఎక్సైజ్ భవనం నిర్మాణంలో జరిగిన అవకతవకల పై ఉన్నతాధికారులు విచారణ జరిపి, నాణ్యతా ప్రమాణాలు ఏమాత్రం పాటించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, నూతన భవనాన్ని తగిన మరమ్మత్తులు చేసి ఎక్సైజ్‌శాఖ అధికారులకు అప్పగించి వినియోగంలోకి తీసుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ పాల్గొన్నారు.

## యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ



*పెనుబల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విఎం. బంజర్ నందు మండల విద్యాశాఖాధికారి ఎస్. సత్యనారాయణ చేతుల మీదుగా టీఎస్ యూటిఎఫ్ రాష్ట్ర మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన చర్చలు జరిపి వాటిని సాధించేందుకు కృషిచేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వివి రామారావు మాట్లాడుతూ ఈ నెల 28, 29, 30 తేదీలలో నల్గొండ పట్టణంలో జరిగే టీఎస్ యూటిఎఫ్ రాష్ట్ర మహాసభలో దేశం నలుమూలల నుంచి అనేక మంది వక్తలు ఉపాధ్యాయులను చైతన్యపరిచేలా విద్యారంగ విషయాలు వివరిస్తారని, ఉపాధ్యాయులంతా అత్యధికంగా పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి. వీరస్వామి, కె. శ్రీనివాసరావు, ఎన్‌హెచ్. ప్రసాద్, జి. హనుమంతు, వి తిరుపతిరావు, కెఎస్ఎస్. రాజు, వి. కృష్ణనాయక్, ఏ. సైదారావు, కె. మాధవి, ఎస్‌కె. అబ్దుల్ జాన్‌బి, ఎస్‌కె. షకీలా, ఆర్. లావణ్య, టి. రమేష్, వి. సోమ్లా నాయక్, ఎం. రాము, బి. నాగేశ్వరరావు, ఏ. మణిరామ్, టి. జయ, బి.కోటిరెడ్డి, వి. శ్రావణ్, పి. ముత్తయ్య, టి.వందనం తదితరులు పాల్గొన్నారు.

## పాలేరులో పర్యటించిన స్టేట్ ఈఎన్సీ బృందం

*కూసుమంచి, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) :*



ఖమ్మంజిల్లా కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయానికి ఇటీవల కాలంలో వచ్చిన వరదల కారణంగా దెబ్బతిన్న కాలువ గేట్లను, పాలేరు అలుగు గేట్లను అధికారుల బృందం పరిశీలించింది. సోమవారం వారు స్థానిక అధికారులతో కలిసి రిజర్వాయర్ పరిసరాలు పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పర్యటన వివరాలు నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అనిల్‌కుమార్, విజయ్‌భాస్కర్‌రెడ్డితో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 30 శివాలయం హుండీ లెక్కింపు

*కూసుమంచి, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) :*

కూసుమంచి శివాలయంలో భక్తులు మొక్కుబడిగా సమర్పించిన

కానుకల హుండీ ఈనెల 30న లెక్కించనున్నట్లు ఆలయ ముఖ్య కార్యనిర్వహణాధికారి కాముని శ్రీకాంత్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 30న సోమవారం ఆలయ ప్రాంగణంలో ఉదయం 11గంటలకు హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## ట్రాక్టర్ దొంగల అరెస్ట్

## రెండు ఇంజన్లు, ఏడు ట్రక్కులు స్వాధీనం

*కూసుమంచి, డిసెంబర్ 23 (ప్రభాతవార్త) :*



కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మంరూరల్, సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాక్టర్ల దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్సై నాగరాజులు తెలిపారు. సోమవారం కూసుమంచి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే..కూసుమంచి శివారులోని స్టోన్ క్రషర్ వద్ద సోమవారం వాహన తనిఖీలు చేస్తుండగా రెండు ట్రాక్టర్లు వేసుకుని ముగ్గురు వ్యక్తులు సూర్యాపేట జిల్లా, మునగాల మండలం, కొక్కిరేణి గ్రామ నివాసులు నూకా వీరబాబు, దాసరి నాగరాజు, సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలం, వెల్దండి గ్రామ నివాసి వేవర శ్రీధర్‌లను ఆపి పరిశీలించగా వారు రెండు ట్రాక్టర్ ఇంజిన్లు, రెండు ట్రక్కులు దొంగతనము చేసి తీసుకొస్తున్నామని ఒప్పుకున్నారని, వారిని స్టేషన్‌కు తరలించి విచారించగా తాము కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మంరూరల్, సూర్యాపేట జిల్లా గరిడేపల్లిలలో పలు దొంగతనాలు చేసి అమ్మిన ఐదు ట్రాక్టర్ ట్రక్కుల వివరాలూ వెల్లడించారని తెలిపారు. ఇలా దొంగతనాలు చేసిన ట్రాక్టర్‌లను, ట్రక్కులను చేగొమ్మ గ్రామానికి చెందిన బొల్లం సైదులు, నేలపట్ల గ్రామానికి చెందిన నూకల చిన్నసైదులకు అమ్ముతుంటామని అంగీకరించినట్లు సీఐ తెలిపారు. ఈ సమాచారంతో వారినీ విచారించగా నేరం ఒప్పుకున్నారని, ఇలా దొంగతనం చేసిన ట్రక్కులను ఒక్కంటికి రూ.60వేలకు అమ్మినట్లు తెలిపారని తెలిపారు. ఈ దొంగతనం కేసులో మొత్తం ఐదుగురుని రిమాండ్‌కు తరలించినట్లు వారు పేర్కొన్నారు. చాకచక్యంగా ఈ కేసును ఛేదించేందుకు తమ సిబ్బంది ఎస్సై నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ పీ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్ శ్రీశైలం, గోపి, హోంగార్డ్‌లు రాంబాబు, రమేష్‌లను సీఐ సంజీవ్ అభినందించి, రివార్డు అందజేశారు.

## నేడు కళ్యాణలక్ష్మీ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ

*కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:*



కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు కామేపల్లి రైతు వేదికలో మంగళవారం ఉదయం 10గంటలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని తహశీల్దార్ సీహెచ్ సుధాకర్ సోమవారం తెలిపారు.లబ్దిదారులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని ఆయన కోరారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## బిఆర్ఎస్ నేతల నివాళి, సంతాపం



*నేలకొండపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*

ఇటీవల నేలకొండపల్లి గ్రామంకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడు, పట్టణ వర్తక సంఘం నాయకుడు మాటూరి సుబ్రమణ్యం మాతృవియోగంకు గురైనారు. సుబ్రమణ్యం మాతృమూర్తి గారైన మాటూరి సుగుణ దశదిన కార్యక్రమం సోమవారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు జరిగింది. ఈ సందర్బంగా మృతురాలు మాటూరి సుగుణ చిత్రపటం వద్ద నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి తెల్లగొర్ల చినలింగస్వామి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలు కుటు ంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

## సిపిఎం నేతల నివాళి



*నేలకొండపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*

ఇటీవల నేలకొండపల్లి గ్రామంకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడు, పట్టణ వర్తక సంఘం నాయకుడు మాటూరి సుబ్రమణ్యం మాతృవియోగంకు గురైనారు. సుబ్రమణ్యం మాతృమూర్తి సుగుణ దశదిన కార్యక్రమం సోమవారం వాసవి భవన్ నందు జరిగింది. మృతురాలు మాటూరి సుగుణ చిత్రపటం వద్ద సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు గుడవర్తి నాగేశ్వరరావు, స్థానిక పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, మండల సీపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, కొత్త రమేష్, బెల్లం లక్ష్మి, కూచిపూడి శ్రీదేవి, మున్నంగి లక్ష్మి, అర్వపల్లి నాగయ్య, మందడపు ఈశ్వర్‌లు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలు కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, తెలిపారు.

## సుగుణ మృతికి ఆర్యవైశ్యుల సంతాపం

*నేలకొండపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*

ఇటీవల నేలకొండపల్లి గ్రామంకు చెందిన వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షులు మాటూరి శేషగిరిరావు సతీమణి, సుగుణ బేకరీ యజమాని మాటూరి సుబ్రహ్మణ్యం మాతృమూర్తి సుగుణ మృతి చెందారు. సోమవారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు మృతురాలు మాటూరి సుగుణ దశ దిన కార్యక్రమం జరిగింది. మృతురాలు సుగుణ చిత్రపటం వద్ద ఎఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నేలకొండపల్లి మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్ , పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు, పైనంపల్లి పిఏసీసీ అధ్యక్షు డు డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకుడు గెల్లా జగన్మోహన్ రావు, మండల నాయకులు తెల్లాకుల అశోక్, షరాబు పవన్ కుమార్, యర్ర నాగేశ్వరరావు, అనుమల శ్రీనివాసరావు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. రేగూరి హనుమం తరావు మాట్లాడుతూ మాటూరి సుగుణ చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను ఆయన గుర్తు చేసుకున్నారు. మృతురాలు సుగుణ కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

**ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాలమాయా దేవి**

**ఓటర్ జాబితా సవరణ పారదర్శకంగా చేపట్టాలి**

**ఓటర్ సవరణపై అధికారులతో సమీక్షించిన ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్**

**ఖమ్మం, డిసెంబర్23, ప్రభాతవార్త:**
జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఎలకోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో ఓటర్ సవరణ జాబితా 2025 పై ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయాదేవి, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఓటర్ సవరణ జాబితా 2025 పై జిల్లాలో చేపడుతున్న చర్యలను అదనపు కలెక్టర్లు, అధికారులు వివరించారు.ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి మాట్లాడు తూ, ఓటర్ జాబితాలో నూతనంగా నమోదవు తున్న వారి వివరాలను ర్యాండంగా చెక్ చేయా లని సూచించారు. ఓటర్ జాబితాకు సంబంధి ంచి వచ్చిన ప్రతి అభ్యంతరం, క్లెయిమ్ ను పూర్తి స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారు లకు సూచించారు. ఓటర్ జాబితా నుంచి ఓటు తీసే సమయంలో స్పష్టమైన సమాచారం, కారణాలు ఉండాలని, ఓటర్ జాబితా సవరణ 2025 పూర్తి పారదర్శకంగా జరగాలని, ప్రతి కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, జిల్లాలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా సందర్భంగా ఫారం 6, 6ఏ, 7, 8 దరఖాస్తులు 21 వేల 274 రాగా, ఇప్పటివరకు 18 వేల 192 దరఖాస్తులు పరిష్కరించామని, 2 వేల 977దరఖాస్తులు తిరస్కరించగా, 105 పెండింగ్ లో ఉన్నాయని, నవంబర్ నెలలో నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ రోజులలో జిల్లాలో మొత్తం 1181 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సిం హారావు, రాజేందర్, తహసీల్దార్లు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంతో పురోభివృద్ధి సాధిస్తున్న సింగరేణి సంస్థ

**- సింగరేణి దినోత్సవ వేడుకల్లో మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎం వెంకటరామారావు - ఆకట్టుకున్న స్టాల్స్**



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 23**
సింగరేణి సంస్థ సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ సారథ్యంలో ఎంతగానో పురోభివృద్ధిని సాధిస్తుందని, ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించి విద్యుత్ ఉత్పాదకత రంగంలో సత్తా చాటుతుందని మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎం వెంకటరామారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో సింగరేణి సంస్థ దినోత్సవ వేడుకలను సింగరేణి జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సింగరేణి జీతభత్యాలే కాకుండా సంస్థ ఆర్జించే లాభాల్లో కూడా వాటా అందిస్తుందన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం కార్మికుల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతుందన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా సింగరేణి సంస్థ లక్షలాదిమందికి జీవనోపాధి కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, డీవైసీఎంవో మేరీకుమారి, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, ఐఎన్‌టీయూసీ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, ఏఎస్వో వెంకటరమణ, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, సెక్యూరిటీ ఆఫీసరన కె.శ్రీనివాస్, డీవైపీఎం పీబీ.అవినాష్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాసరావు, వి.రామేశ్వరరావు, ఏరియా కార్మిక సంఘాల నాయకులు ఇల్లందు లేడీస్ క్లబ్, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గేల్లా కేశవరావు పార్క్‌ను సందర్శించిన మేయర్

**ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త**



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 31వ డివిజన్ బోసు బొమ్మ సెంటర్ నందుగల వాటర్ ట్యాంకు నగర ప్రజలకు మార్కెట్ వచ్చే వాహనాలకు అంతరాయం కలుగుతుందన్న ఫిర్యాదు మేరకు ఈ రోజు సాయంత్రం ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. గత కొన్ని సంవత్సరాల నుండి నీళ్ల ట్యాంకును వాడుకలో ఉంటుంది కనుక మార్కెట్కు వచ్చే ప్రజలకు, హమాలీలకు చాలా సౌకర్యంగా ఉందని స్థానికులు తెలియజేశారు.అనంతరం గెల్లా కేశవరావు పార్కును సందర్శించారు. సాయంత్రం వేళ ఎక్కువ సంఖ్యలో మహిళలు వాకింగ్కు వస్తున్నారని వాకింగ్ ట్రాక్ (మట్టి )ఏర్పాటు చేయాలని,పార్కు చుట్టు వున్నా పహారీ గోడ ఎత్తు పెంచాలని, స్థానికులు మేయర్ గారిని కోరారు. ఓపెన్ జిమ్ పరికరాలకు ఆయిల్ చేస్తున్నారా లేదా!వాటి పరిస్థితి స్థితిగతులు పార్కు వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. వారితోపాటు 35వ డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు ఈ ఈ కృష్ణలాల్ డి ఈ మాధవి స్థానిక నాయకులు ఎర్ర శ్రీకాంత్, ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి



**అదనపు కలెక్టర్లు శ్రీజ, శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం, డిసెంబర్ 23, ప్రభాతవార్త**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లు డా. శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి లు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లు ప్రజల దరఖాస్తులు స్వీకరించారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బి. రవి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 77 నందు ఎకరం 20 గుంటల వ్యవసాయ భూమి తన తల్లి పేరు మీద ఉందని, ఆ భూమిపై తాను ఆధారపడి జీవిస్తున్నామని, 10 సంవత్సరాల క్రితం ఎన్టీపీసీ స్వాధీనం చేసుకుని జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటివరకు ఎటువంటి ఉద్యోగం ఇప్పించలేదని, దరఖాస్తు పరిశీలించి నాకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డిఓకు రాస్తూ పరిశీలించి నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.రఘునాథ పాలెం మండలం భూడిదంపాడు గ్రామానికి చెందిన కే. శిల్ప ప్రజా పాలన కార్యక్రమం నందు దరఖాస్తు నెంబర్ 202438/499 ద్వారా ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేశానని, గ్రామంలో జరిగే సర్వేలో తన పేరు రాలేదని, ఆన్లైన్లో పేరు వచ్చే విధంగా చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.సింగరేణి మండలం గంగారాం తండ గ్రామానికి చెందిన భూక్యా ఉషారాణి తాను బిఎడ్ చదివానని, సదరం సర్టిఫికెట్ లో వివరాలు తప్పుగా నమోదు అయ్యాయని, వాటిని సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన తుడుం బేబి తాము ఎస్సి కులానికి చెందిన వారమని, కూలి పని చేస్తూ జీవిస్తున్నామని, వ్యవసాయం నిమిత్తం సెంటు భూమి లేదని మా యందు దయతలిచి వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం తరఫున భూమి సహాయం చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి అనంతరం తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ సందర్భంగా అదనపు కలెక్టర్ లు ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ తెలిపారు.



## వెదురు ద్వారా ఏటా రూ 15 కోట్లు సంస్థకు ఆదాయం

**రాష్ట్రంలో అతిపెద్ద డిపో "సత్తుపల్లి "**

**ఎఫ్. డి. సి. జనరల్ మేనేజర్ స్కైలాబ్**

**సత్తుపల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నాలుగు డిపోల ద్వారా ప్రతి ఏటా ఎదురు బొంగులు యాలం ద్వారా అటవీ అభివృద్ధి సంస్థకు యాట రూ 15 కోట్ల రూపాయలు ఆదాయం లభిస్తుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ హైదరాబాద్ జి స్కైలాబ్ అన్నారు. సత్తుపల్లి డిపో కొచ్చిన ఆయన సోమవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న సత్తుపల్లి, కొత్తగూడెం, పాల్వంచ, ములుగు, డిపోల్లో 6200 హెక్టార్లలో ఉన్న వేదురు పైడిపోలు కు యాట 25 లక్షలు నుండి 30 లక్షలు ఎదురు బొంగులు వస్తుంటాయని ఈ బొంగులను వేలం పాటల ద్వారా పై డిపోల్లో నిర్వహించగా కార్పొరేషన్కు రూ15 కోట్ల రూపాయలు దాకా ఆదాయం వస్తుందని జిఎం చెప్పారు. ఈ వేలంలో ఎదురు బొంగు రూ 50 రూపాయలకు విక్రయించగా, ఒక్కో ఎదురు బొంగు ఖర్చు రవాణా కటింగ్ లాటింగులకు రూ 20 రూపాయలు పోగా ఎదురు బొంగు ఒక్క ఇంటికి రూ 30 రూపాయలు చొప్పున లాభం వస్తుందని ఆయన అన్నారు. ఈ ఎదురు పెంచడం వల్ల కాలుష్యాన్ని నివారించే పర్యావరణ పరిరక్షణ కు ఎంతో ఉపయోగపడుతుందని జిఎం అన్నారు. ఈ ఎదురు బొంగులను ఉమ్మడి రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి రైతులు చిరు వ్యాపారులు వచ్చి కొనుగోలు చేసుకుని వ్యవసాయ పంటలకు నర్సరీలకు ఉపయోగించుకుంటారని ఆయన అన్నారు. పై నాలుగు డిపోల్లో కన్నా రాష్ట్రంలోనే అతిపెద్ద డిపోగా సత్తుపల్లి కొనసాగుతుందని జిఎం స్కైలాబ్ చెప్పారు. 2500 హెక్టార్లలో ప్లవరింగ్ : 1979 80 సంవత్సరం ప్లాంటేషన్ లో 40 సంవత్సరాలు దాటిన ఎదురు కి ప్లవరింగ్ రావటం మూలంగా దీని స్థానంలో ఇప్పటివరకు 1000 హెక్టార్లలో కొత్తగా ఎదురు ప్లాంటేషన్ వేయడం జరిగిందని మిగిలిన 1500హెక్టార్లలో వచ్చే 2025 26 లో పూర్తి చేస్తామని జిఎం చెప్పారు. ఈ ప్లవరింగ్ వచ్చినవి తీసి మంచిదాన్ని లాంగ్ బాంబో. పనికిరానివి కట్స్ గా ( ముక్కలు) చేసి వీటిని ఆర్టికల్చర్ నర్సరీలకు ఉపయోగిస్తామని ఆయన అన్నారు. ఇప్పటివరకు 1500 హెక్టార్లలో కటింగ్ చేయడం జరిగిందని అన్నారు. వేలంలో మార్పు : ప్రస్తుతం రాష్ట్రంలో పైడిపోల్లో జరుగుతున్న ఎదురు వేలం పాటలో స్వయంగా వచ్చి పాల్గొనవలసి వస్తుందని ఈ విధానానికి స్వస్తి పలికి వచ్చే ఏడాది మార్చి ఏప్రిల్ నెల నుండి కొత్త విధానం ప్రవేశపెడుతున్నట్లు జి ఎం స్కైలాబ్ చెపారు. దీంతో ఏ రాష్ట్రంలో నుండైనా ఈ వేలం పాటలో పాల్గొనేటట్లు కొత్త విధానాన్ని ప్రవేశపెడుతున్నామని జిఎం చెప్పారు. ఎదురు ప్లాంటేషన్లలో సాధనం, ముల్లెం అనే ఎదురు విత్తనాలను ఇప్పటివరకు వాడుతున్నామని వీటికి ప్లవరింగ్ రావటం జరుగుతుందని, కొత్త విత్తనం బ్యాంబో శాన్విటేషన్, స్టాక్ సి అనే రెండు కొత్త విధానాలను వాడితే ఎదురు చెట్టుకి జీవితాంతం పువ్వు రాదని జిఎం స్కైలాబ్ చెప్పారు. పక్కన ప్లాంటేషన్ మేనేజర్ నాగరాజు డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్ సిద్ధార్థ లుఉన్నారు.

## పేద ప్రజలకు క్రిస్టమస్ దుస్తులు పంపిణీ

**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 23 ప్రభాతవార్త:**



క్రిస్టమస్ సందర్భంగా శ్రీ చైతన్య సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిరు పేదలకు చీరలు, పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గత 20 ఏళ్లకు పైగా ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని నిరు పేదలు కూడా క్రిస్టమస్‌ను సెలబ్రేట్ చేసుకోవాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని శ్రీ చైతన్య సేవా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పద్మా అన్నారు. ఈ కార్యక్రమంలో 19 డివిజన్ కార్పొరేటర్ శామకూరి వెంకటనారాయణ, రవి, వెంకట నారాయణ, రమ, దుర్గారావు పాల్గొన్నారు

# గణితాభివృద్ధిలో రామానుజన్ సేవలు మరువలేనివి

*మధిర రూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:*

భారతీయ గణిత మేధావి శ్రీనివాసా రామానుజన్ గణితాభివృద్ధికి చేసిన సేవలు అనిర్వచనీయమని మాటూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెరుపల్లి శ్రీహరి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మాటూరు ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు టాలెంట్ టెస్టు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణాతాభివృద్ధికి అవిరళ కృషిచేసిన మహనీయుల సేవలు స్మరించుకొని వారి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయుడు మేడేపల్లి శ్రీనివాసరావు వితరణగా అందజేసిన బహుమతులను పంపిణీ



చేశారు.

**విజేతలు వీరే...**

మేడిశెట్టి మహాలక్ష్మీ, దోనెపూడి కావ్య, శ్రీరాముల ఉపేంద్ర, కుంచం మహేశ్వరి, ఒంటిపులి తరుణి, పడిగల ఉమావేదవతి, వేముల సిరిచందన, ముదిగొండ తేజశ్రీ, శీలం విష్ణుప్రియ, మేడిశెట్టి భవానీ, నాగపూజిత, వేల్పుల నిహారిక, గుడ్ల శ్యామ్‌కౌశిక్, పుచ్చా డోలా శంకర్, దోనెపూడి అద్వైత, మేడిశెట్టి వైష్ణవి, గంగదేవుల ఉషారాణి, ఆళ్ల అశ్విని,




దేవిశెట్టి సుమల్లిక, మేడిశెట్టి శారదా, బొర్రా సంజన, వేముల నర్సింహారావు, ప్రత్యూషిత, జాస్మిన్, శివానీ, రాయబారపు రాజు, ఆల్ల అశ్విని, దేవిశెట్టి సుమల్లిక సాధించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దివి సాయి కృష్ణమాచార్యులు, సంక్రాంతి శ్రీనివాసరావు, కొలగాని ప్రసాదరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, సునీత, శ్రీనివాసరెడ్డి, రవికుమార్, వరప్రసాద్, ఇసాక్ పాల్గొన్నారు.

## క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో శేలైష్ కిరణ్ ఘన విజయం



*కొత్తగూడెం, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలోని సెంట్రల్ వర్క్ షాప్‌లో సోమవారం జరిగిన క్రెడిట్ సొసైటీ ఎలక్షన్స్‌లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అభ్యర్థి శేలైష్ కిరణ్ ఘన విజయం సాధించారు. బారీ మెజార్టీ తో 59 ఓట్లకు గాను 49 ఓట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచి డైరెక్టర్‌గా నియమితులయ్యారు. గులాబీ జెండా ఎగరవేసిన వేముల శైలేష్ కిరణ్‌కు టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం, విజయ్ కుమార్, కంచర్ల శ్రీనివాస్, ప్రసాద్ సెంట్రల్ కమిటీ మెంబర్స్, ఫిట్ సెక్రటరీ సూరజ్, బ్రాంచ్ సెక్రటరీ శివకుమార్, అమరేందర్, అశోక్, విజయ భాస్కర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్, రాష్ట్రపతి అవార్డులు సాధించేలా శిక్షణ పొందండి





*కొత్తగూడెం, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:*

స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు గవర్నర్, రాష్ట్రపతి అవార్డులు రావాలని, ఆ విధంగా ట్రైనింగ్ తీసుకోవాలని సింగరేణి సంస్థ సీఎండీ బలరాం సూచించారు. సింగరేణి ఆవిర్భావ వేడుకలు జరుగుతున్న ప్రకాశం స్టేడియంలో స్టాల్స్‌ను ప్రారంభించారు. దాదాపు 20 స్టాల్స్ ఏర్పాటు చేయగా వాటిలో స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టాల్‌ను సీఎండీ ప్రత్యేకంగా అభినందించారు. వెంటనే సదరు జీఎంను పిలిచి వీరికి ఏం కావాలో అన్ని సమకూర్చండి అంటూ ఆదేశించారు. అన్నింటికి కంటే మీ స్టాల్ బాగుందని కితాబిచ్చారు. ఫైనరింగ్ ప్రాజెక్ట్స్ బ్రిడ్జి టవర్‌ను కట్టిన విధానాన్ని పరిశీలించి సీఎండీ దానిపైన ఎక్కి పరిశీలించారు. పిల్లలు కూడా ఎక్కువ మంది వచ్చి ఆసక్తిగా తిలకించారు. సీఎండీ, డైరెక్టర్లు, జీఎంలు ఫోటోలు దిగేందుకు పోటీ పడ్డారు.





## వరికొయ్యలను కాల్చొద్దు



*ఎర్రుపాలెం, డిసెంబరు 23, ప్రభాతవార్త:*

వరి, మొక్కజొన్న పంటల అవశేషాలు కాల్చటం ద్వారా అనేక అనర్థాలు జరుగుతున్నాయని, నేలకు మేలు చేసే క్రిమీకీటకాలు నశించడమేకాదు, భూమిలో సారం తగ్గిపోవడం జరుగుతుందని మధిర ఏడీఏ విజయ్‌చంద్ర తెలిపారు. సోమవారం మండలంలోని చొప్పకట్లపాలెం గ్రామంలో ఆయన పర్యటించారు. మొక్కజొన్న, వరి పంట కోతల అనంతరం మిగిలిన పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్నడం ద్వారా రైతులకు క్షేత్రస్థాయిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఎండాకాలంలో అవశేషాలు కాల్చివేయడంతో భారీ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయని, కొన్నిసార్లు విలువైన ఆస్తులు, మూగజీవాలు అగ్నికి ఆహుతవుతున్నాయని తెలిపారు. విపరీతమైన వేడితో భూసారాన్ని కోల్పోతుందని, నత్రజని, పార్మరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుందన్నారు. మల్చర్ పరికం కొయ్యకాళ్ల గడ్డిని చిన్నచిన్న ముక్కలుగా కత్తిరంచి నేలపై సమాంతరంగా పరుస్తుందన్నారు. దీన్ని నీటి తడి పెట్టి అలాగే వారం, పదిరోజులపాటు మురగనివ్వాలన్నారు. తర్వాత దున్నితే మొక్కలూ మారిన గడ్డి నేలలో కలిసిపోతుందన్నారు. దీంతో నేలలో తేమశాతం పెరుగుతుందన్నారు.

## వేడుకల్లో పాల్గొన్న ఐఎన్‌టీయూసీ నేతలు

*రుద్రంపూర్, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:*



ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు ఆధ్వర్యంలో సింగరేణి డే సందర్భంగా కొత్తగూడెం ఏరియాలో జి.ఎం ఆఫీస్, రుద్రంపూర్ ప్రగతి వనంలో స్టాల్స్, అలాగే రామవరం కమ్యూనిటీ హాల్ ను 30 లక్షల తో రెన్యువేషన్ చేయడం జరిగింది, ఈ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిలుగా సింగరేణి సంస్థ సీ.ఎన్.ఎండి బలరాం, ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్, సింగరేణి సంస్థ డైరెక్టర్లు డి,సత్యనారాయణరావు,(ఈ ఎం), జి.వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్(పా),(పి.పి) వీరితో పాటు సుభాని,జి.ఎం,(సిఎస్డి), మనోహర్,జి.ఎం,ప్రాజెక్ట్ ప్లానింగ్,సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు,కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, వికాస్ యాదవ్,ఆల్బర్ట్, కోటిరెడ్డి, ఎస్.ఓ.టు. జి.ఎం, సూర్యనారాయణ జి.ఎం,(సివిల్), నరసింహా రావు,పి.ఓ, శ్రీ రమేష్,పి.ఓ, రవీందర్ ఏజెంట్, సూర్యనారాయణ రాజు ఏజీఎం,(ఈ ఎం), రామకృష్ణ, ఏ.జీ.ఎం,(సివిల్), శివ కేశవరావు డీజీఎం(పర్సనల్) యోహాన్ (ఐఈడి), ఏం వెంకటేశ్వరరావు (ఏ.ఎస్.ఓ) బి.శంకర్,(వర్క్ షాప్)టి.అనిల్, ఉపేందర్ బాబు, శ్రీనివాస్ రావు సెక్యూరిటీ ఆఫీసర్, మరియు ఉద్యోగులు, కార్మిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆశవర్కర్ల బస్సుజాతాను జయప్రదం చేయండి



*మధిర రూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఆశాలకు వేతనాలు పెంచడంతోపాటు ఉద్యోగభద్ర కల్పిస్తామని మేనిపెస్టోలో ప్రకటించినప్పటికీ నేటికీ అమలుకావడం లేదని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు శీలం నర్సింహారావు విమర్శించారు. సోమవారం మధిరలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఆశాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన బస్సు జాతా ఈనెల 26వతేదీన ఖమ్మానికి చేరుకుంటుందని తెలిపారు. అనంతరం బస్సు జాత పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ బస్సు జాతాలో ఆశాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పడకంటి మురళీ, వేముల లక్ష్మీ, వేల్పుల వసంత, కె.జ్యోతి, జి.విజయలక్ష్మీ, బి.నిర్మల పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



*మధిర రూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:*

మధిర మండల పరిధిలోని దెందుకూరు హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పశువులపాక వేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు డి.శ్యామల, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## సెంట్ ఆన్స్‌లో ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు



*ఎర్రుపాలెం, డిసెంబర్ 23, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలోని సెంట్ ఆన్స్ హైస్కూల్ అండ్ ఇంగ్లీష్‌మీడియం ఉన్నత పాఠశాలలో సోమవారం సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఆర్‌సీఎం విచారణ గురువులు పాదర్ కొప్పుల శౌరి, ఎస్ఐ వి.వెంకటేష్‌లతో కలిసి ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ పాతిమా, కరస్పాండెంట్ సిస్టర్ కుమారి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాదర్ శౌరి మాట్లాడుతూ ఏసుప్రభువు ఏరోసలయం దేశంలో పశువుల పాకలో జన్మించి సర్వోన్నతుడై ఈ లోకంలో ఉన్న పాపవిమోచనం కోసం అవతరించి లోక రక్షకుడిగా అవతారమెత్తిన గొప్ప దేవుడని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సిస్టర్ జీజీ, సిస్టర్ లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏరియాలో ఘనంగా 136వ సింగరేణి దినోత్సవ వేడుకలు





## - ముఖ్య అతిథిగా ఏరియా జీఎం శాలెంరాజు
## - అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**రుద్రంపూర్, డిసెంబర్ 23 – ప్రభాతవార్త:**
సింగరేణికొత్తగూడెం ఏరియాలో సోమవారం సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జీఎం కార్యాలయ ఆవరణలో ఏరియా జీఎం శాలెంరాజు సింగరేణి జెండా ఎగరవేయడం జరిగింది, తదుపరి రుద్రంపూర్ మార్కెట్ ఏరియాలోని అమరవీరుల స్థూపం నుండి ప్రగతి వనం వరకు సింగరేణి రన్ నిర్వహించి, ప్రగతి వనంలో సింగరేణి జెండా ఎగరవేసి, వివిధ రకములైన 8 స్టాల్స్‌ను ప్రారంబించారు.సాయంత్రం 7.30 గంటలకు రుద్రంపూర్ ప్రగతివనంలో జరిగిన సింగరేణి దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు హాజరైనారు. వీరితో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె. గట్టయ్య, ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహ రావు హాజరు అయ్యారు. ముందుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేంరాజు, కొత్తగూడెం సేవ అధ్యక్షురాలు ఇతర అధికారులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి సింగరేణి దినోత్సవ వేడుకలకను ప్రారంబించారు. ఈ సింగరేణి దినోత్సవ వేడుకలలో వివిధ సంస్కృతిక కార్యక్రమాలు అయినటువంటి ఫోక్ డ్యాన్స్, మిమిక్రీ, మ్యాజిక్ షో మరియు డ్యాన్స్ ప్రోగ్రాం, సింగరేణి కళాకారులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం జరిగింది.ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జి.ఎం. గారితో పాటు కొత్తగూడెం ఏరియా కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె. గట్టయ్య, ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహ రావు, సేవా అధ్యక్షురాలు జి.మధుర వాణి షాలేం రాజు, ఎస్ఓటు జిఎం కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఎ.జి.ఎం (సివిల్) సి. హెచ్. రామకృష్ణ, డి.జి.ఎం (పర్సనల్) బి. శివ కేశవ రావు,జి.కె. ఒ.సి. పి.ఓ. రమేశ్, ఏజెంట్ రవీందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం. వేంకటేశ్వర రావు, డి.జి.ఎం. (పర్సనల్) బి. శివ కేశవ రావు, ఎన్. యోహన్, బి.మాధవ్, మదన్మోహన్, తోట సత్యనారాయణ, సీనియర్ పి.ఓ.లు మజ్జి మురళి, జి. సంఘమిత్ర, కే దేవదాస్, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ వి. శ్రీనివాస రావు, రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. పరశురాములు, సేవ కోఆర్డినేటర్ సి. హెచ్. సాగర్, అన్నీ మైన్స్ డిపార్ట్మెంట్స్ హెడ్స్, అధికారులు, సుపెర్వైసర్స్, యూనియన్ నాయకులు, పిట్ సెక్రెటరీలు, సేవా సెక్రటరీ అనిత, అధిక సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు మరియు మహిళలు పాల్గొన్నారు.

# ప్రణవ్‌కు నాగలిని బహుకరించిన రైతులు

**హుజురాబాద్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లలో.. ఘనంగా జాతీయ రైతు దినోత్సవం..**

**రైతు చేతి పదివేళ్ల భూమిలోకి పోతేనే.. మనకు ఐదేళ్ల నోటిలోకి పోతాయి.. కాంగ్రెస్‌నేత ఒడితల ప్రణవ్**



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**
వ్యవసాయం అనే పదంలోనే... సాయం ఉంది. అగ్రికల్చర్ అనే మాటలోనే.. కల్చర్ ఉంది. ప్రపంచానికి కల్చర్‌ని సహాయం చేసే గుణాన్ని సమాజానికి నేర్పిన గొప్ప ఉపాధ్యాయులు.. మన అన్నదాతలని, వారి చేతిలోని పది వేళ్ల నిత్యం మట్టిలోకి పోతేనే.. మనందరికి ఐదు వేళ్ల నోటిలోకి పోతాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. సోమవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా హుజురాబాద్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయాల ఆవరణలో రైతులు, ఖరీదుదారులు, అడ్తిదారులు, హామాలీ కార్మికులు, కార్యలయ సిబ్బందితో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆదర్శవంతమైన పలువురు రైతులను ఘనంగా శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ అన్నం పెట్టే అన్నదాతలకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందలం

ఎక్కించిందని, 21వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేసి, సన్న వరిదాన్యానికి క్వింటాల్‌కు 500 బోనస్ అందించిన ఘన చరిత్ర దేశంలో తెలంగాణ ప్రభుత్వానికి ఉందని ప్రణవ్ అన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా పథకం కింద రైతాంగానికి ఆర్థిక సహాయం అందించనుందన్నారు. ముమ్మాటికి ఇది రైతుల పక్షపాత ప్రభుత్వమని ప్రణవ్ కొనియాడారు. జాతీయ రైతు దినోత్సవం సందర్బంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని రైతంగానికి పేరు పేరున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా పలువురు రైతులు ప్రణవ్‌బాబుకు సృజనాత్మకంగా తయారు చేసిన నాగలిని బహుకరించారు. రాష్ట్రంలో గత 10 సంవత్సరాలతో పొల్చుకుంటే, ఈ సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ సహాకారం రైతాంగానికి ఎంతో మేలు చేసిందన్నారు. రైతుల ఋణం తీర్చుకోవడానికే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రానున్న రోజులు రైతు సంక్షేమానికి మరింత పెద్దపీట వేస్తాయని ఒడితల ప్రణవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సదానందం, పూదరి రేణుక శివకుమార్, అఫ్సర్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి మల్లేషం, సహాయ కార్యదర్శి రాజు, నగునూరి రవీందర్, కామిశెట్టి ప్రకాష్, మార్కెట్ డైరెక్టర్ దొడ్డె శ్యాంకుమార్, గర్రెపెల్లి సతీష్, కొడారి స్వామి, కందాల తిరుపతి, మర్రి రాంరెడ్డిలతో పాటు పలువురు రైతులు, హామాలీ కార్మికులు పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ మార్కెట్ విధానాలను వ ఉపసరించుకోవాలి

**ఏఐకెఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి**

***డిసెంబర్ 23, ప్రభాతవార్త సుబేదారి***
:23122024 రోజున సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో సుబేదారి అమరవీరుల స్థూపం ముందు వ్యవసాయ మార్కెటింగ్ పై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పాలసీ పత్రాలను అఖిలపక్షం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎన్ రెడ్డి హంస రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవసారి గద్దెనెక్కిన తర్వాత రైతు నల్ల చట్టాలను తుంగలో తొక్కి కార్పోరేట్ వ్యవస్థ కు కొమ్ము కాస్తున్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని తీసుకువచ్చి పేద మధ్యతరగతి రైతులకు తీవ్ర నష్టం కలిగించే పాలసీలు తీసుకువచ్చి పెట్టుబడిదారీ వ్యవస్థకు అనుకూలంగా ఉండే పాలసీలు తీసుకువచ్చి రైతులకు నష్టం చేసే విధంగా చట్టాలు చేస్తుంది ఈ కేంద్ర ప్రభుత్వం తక్షణమే నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా తక్షణమే రైతు సంఘాలతో చర్చలు జరపాలని,పంజాబ్ సరిహద్దుల్లో రైతుల పోరాటం పై అనుచివేతను ఆపాలని గ్రేటర్ నోయిడాలో జైల్లో ఉన్న రైతు నాయకులను విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఏ ఐ కే స్ జిల్లా బాధ్యులు ఏం. చుక్కయ్య, పైడి సంఘం జిల్లా బాధ్యులు ఉత్కూరి రాములు, కౌడగాని శివాజీ, రాష్ట్ర కమిటీ సభ్యులు వక్కల కిషన్, నీల రవీందర్, మొగిలి శ్రీనివాస్ రావు, ఇందు, జ్యోతి, అనిల్, సందీప్, పరమయ్య, రాజు, అనూష తదితరులు పాల్గొన్నారు.

# శివ శృతి నాయక్ సేవలు అభినందనీయకం




***రుద్రంపూర్, - ప్రభాతవార్త:***
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామపంచాయతీలో ఉన్న సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న శివ శృతి నాయక్ తనవంతు విరాళం అందించి అందరినీ ఆశ్చర్యపర్చింది. హైదరాబాద్లోని పంజాగుట్ట అందుల సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధ ఆశ్రమం కోసం వీరికి ఆర్థిక సేకరణలో భాగంగా సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ఉన్నత పాఠశాలను ఆశ్రయించారు. అయితే స్కూల్ యాజమాన్యం ఆర్థిక సేకరణలో ప్రతి ఒక్క విద్యార్థి ని విద్యార్థులకు ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు భాగస్వామ్యం చేసి అక్షరాల మూడు లక్షల రూపాయలను స్కూల్ తరఫు నుంచి సోచ్ అందుల సొసైటీ వారికి నగదును పాఠశాల ఆవరణలో అందజే యడం జరిగింది. ఈకో క్లబ్ సెక్రటరీ అయినటువంటి భూక్య శివ శృతి నాయక్ తన వంతుగా తను దాచుకున్న 5000 రూపాయలను అందుల సొసైటీ వారికి అందించింది. అంతేకాకుండా, అనేక కార్యక్రమాలలో తన వంతుగా సేవలను అందిస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. పాఠశాల ఇంత మొత్తం ఆర్థిక సేకరణలో సహాయ సహకారాలు అందించిన విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులకు, బంధుమిత్రులకు స్కూల్ యాజమాన్యం, అందుల సొసైటీ అభినందన తెలియజేశారు.

# కూతురిపై కసాయి తండ్రి అఘాయిత్యం

## - ఫోక్సో కేసు నమోదు చేసిన వన్‌టౌన్ పోలీసులు

***కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:***
కన్న కూతురిపై ఓ కసాయి తండ్రి అఘాయిత్యానికి పాల్పడిన సంఘటన సోమవారం వన్‌టౌన్ పంరిలో చోటు చేసుకుంది. సభ్య సమాజం తలదించుకునేలా ఈ సంఘటన జరిగింది. తన కడుపున పుట్టిన బిడ్డ అని కూడా చూడకుండా తన కూతురిపైనే ఆఘాయిత్యానికి పాల్పడటంతో సదరు యువతి పోలీసులను ఆశ్రయించింది. దీంతో వన్‌టౌన్ పోలీసులు సదరు తండ్రిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.